సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

శనివారం 25 జనవరి 2025 : పేజీలు 8


# నేరాల అదుపునకు కఠిన చర్యలు తీసుకుంటాం..!!

### -వైఎస్ఆర్ జిల్లా నూతన ఎస్.పిగా బాధ్యతలు స్వీకరించిన ఈజి అశోక్ కుమార్



**కడప, మేజర్ న్యూస్:** జిల్లాలో సైబర్ నేరాలను అదుపు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఈజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పి గా ఈజి అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో హెూమ్ గార్డు స్థాయి నుండి జిల్లా ఎస్పి వరకూ సమష్టిగా కృషి చేస్తామన్నారు. మహిళలు, చిన్నారులు పట్ల అఘాయిత్యాలు జరగకుం డా గట్టి చర్యలు తీసుకుంటా మన్నారు. నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. ప్రజలు జిల్లా ఎస్పి కార్యాల యానికి రావడానికి ఎలాంటి సంకోచానికి గురికా వాల్సిన అవసరం లేదన్నారు. మేధావులు, మీడియా, ప్రజల భాగస్వా మ్యంతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తామన్నారు.

మిగతా 2లో

# కొండెక్కిన కబ్జా,,,,

# ప్రభుత్వ భూముల్లో మామిడి పంటలు

### -దోచుకున్నోడికి దోచుకున్నంత,,,, -ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్న వైనం,,, -మాటలు తప్ప చేతలు చూపని అధికారులు




**కబ్జాకు కాదు ఏది అనర్హం అన్నట్లు ప్రస్తుతం కబ్జాలు కొండెక్కుతున్నాయి. ప్రభుత్వ భూములు యదేచ్చగా కబ్జాలు కొనసాగుతూ పండ్ల తోటలతో కలకలాడుతున్నారు. మరి సామాన్యులు ఒక్క సెంటు ఆక్రమించుకుంటే శివతాండవం చేసే అధికారులు మరి కొండెక్కి చేస్తున్న కబ్జాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అందు పట్టడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఖాళీ జాగా కనిపిస్తే అది చెరువు అయినా,కుంట అయినా,ప్రభుత్వ భూమి అయినా వదలడం లేదు. ఇప్పుడు కబ్జాదారులు కొండలు కూడా ఎక్కి మరి కబ్జా చేస్తూ పంటలు సాగుచేస్తున్నారు. అలా కొండెక్కిన కబ్జా రాజంపేట మండలం పోలి రెవెన్యూ విలేజ్ లోని 831 సర్వే నెంబర్లు దర్శనమిచ్చింది. ఎంచక్కా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మామిడి పంటను వేసి మరి సాగు చేస్తూ కళ్ళ ముందే కనిపిస్తున్న మరి అధికారులకు ఎందుకు కనిపించడం లేదో అర్థం కాని పరిస్థితి. 831 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమీ అని స్పష్టంగా తెలుస్తున్న, అందులో మామిడి పంట సాగు చేస్తున్నారని, మొక్కలు స్పష్టంగా దర్శనమిస్తున్న, అది అందరికీ కనిపిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. మరి రాజకీయ ఒత్తిడో లేక ఇతర కారణాలో తెలియదు కానీ కొండెక్కిన కబ్జా రాజంపేటలో అధికారుల నిర్లక్ష్యం కు నిదర్శనంగా మారుతుంది. మరి ప్రజలకు కనిపిస్తున్న కబ్జాలు అధికారులకు

**కనిపిస్తున్నాయో లేదో,,, కొండెక్కిన కబ్జాదారుడు ఎవరో?**

పోలీ రెవెన్యూ గ్రామంలో కబ్జాను కొండెక్కించిన ఆ ఘనుడు ఎవరా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థానికంగా ఉన్నవారికి అతను ఎవరో తెలిసిన, గ్రామస్థాయిలో ఉన్న అధికారులకు తెలిసిన చప్పుడు చేయకుండా ఉండడం చూస్తుంటే దీని వెనుక పెద్ద తతంగమే నడుస్తుందని ప్రజల చర్చించుకుంటున్నారు. మరి యదేచ్చగా రాజంపేట పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతుంటే మరి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి. సామాన్యులపై మాత్రం నిబంధన మేర వ్యవహరించి అధికారులకు కబ్జాదారులపై చర్యలు తీసుకునేందుకు మాత్రం తీరిక ఉండకపోవడం బాధాకరం.




### అన్నమాచార్య కథలు (పార్టు-1)

# తాళ్లపాక నోట్లో మట్టి

### - రోడ్డు పక్కన బొమ్మగా మిగిలిపోయిన 108 అడుగుల అన్నమయ్య విగ్రహం
### -రసికప్రియుల రాసలీలలకు, మందుబాబుల ఆగడాలకు అడ్డాగా థీం పార్కు
### -తయారైనా ప్రారంభానికి నోచుకోని వేంకటేశ్వరస్వామి ఆలయం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వర స్వామి భక్త శిఖామణిగా వెలుగొంది ఆయనలోనే ఐక్యమైపోయిన తాళ్లపాక అన్నమయ్యను అడ్డుపెట్టుకుని అదే పంచాయతీలోని ఒక రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి చేసిన తప్పులు అలాంటివి, ఇలాంటివి కావు. ఎంత పెద్ద తప్పుచేస్తే అంత

మిగతా 2లో




## నేరాల అదుపునకు కఠిన చర్యలు తీసుకుంటాం..!!

**(మొదటి పేజీ తరువాయి)**తప్పు చేసిన వారికి, తప్పు చేయని వారికి మధ్య తేడా ఏమిటో తెలియచెప్పేలా పోలీసింగ్ అమలు చేస్తామ న్నారు. తనపై నమ్మకంతో కడప జిల్లా ఎస్పి గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య ఉన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ



**సంబేపల్లి: మేజర్ న్యూస్:** సంబేపల్లి మండలంలో రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ శుక్రవారం తన సిబ్బందితో ముమ్మురంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు వాహనాల రికార్డులను పరిశీలించారు రికార్డులు సరిగా లేని వాహనాలకు హెల్మెట్ ధరించని వారికి సుమారు 10 వాహనాలకు జరిమానాలు విధించామన్నారు ఈ సందర్భంగా రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ లను ,టు వీలర్ వారు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలన్నారు వాహన దారులు రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టువచ్చన్నారు వాహన తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పరిటాల రవి 20 వర్ధంతి



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** శుక్రవారం పరిటాల రవి 20 వ వర్ధంతి సందర్భంగా సంబేపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నేల ఉన్నంత వరకు పరిటాల రవి పేరు ఉంటుందని వారు మరణించి 20 సంవత్సరాలు అయిన ఇప్పటికీ వారి మీద చెక్కు చెదరని అభిమానం ఆ ఆరు అక్షరాల పేరు,గంభీరంతో కనిపించే ఫోటో చూడగానే ఉప్పొంగే ఉద్వేగం అన్నారు అలాగే వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన పోరాట యోధులు రవన్న అని అన్నారు ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ మరవలేము అన్నారు వారి వారసత్వాన్ని వారి కుమారులు పరిటాల శ్రీరామ్ తండ్రికి తగ్గ తనయుడిగా ముందుకు తీసుకెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు అశోక్ చౌదరి, బీసీ నాయకులు సుబ్బరాజు యాదవ్, ఎంపీటీసీ రామరాజు,బీజేపీ నాయకులు రేపన శివప్రసాద్ బయరెడ్డి, మైనారిటీ నాయకులు ఆలం, ఖాదర్ హుస్సేన్, రామచంద్ర, బీసీ సాధికారత మండల అధ్యక్షులు,రెడ్డప్ప నాయుడు, హేమంత్ కుమార్ మరియు టీడీపీ కార్యకర్తలు టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంపౌండ్‌లో నిర్మించిన ఇంటిని కూల్చివేత




**రామాపురం మేజర్ న్యూస్:**మండలంలోని చిట్లూరు పంచాయతీ చెరువు ముందర పల్లెలో ఎంపీపీ పాఠశాలలో అంగన్వాడి కేంద్ర స్థలం నందు అక్రమంగా ఆదిరెడ్డి ఇండ్లు నిర్మించుకుని ఉన్నారని గ్రామస్తులు తాసిల్దార్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం తాసిల్దార్ తాసిల్దార్ రామానుజులు ఎస్సై సుధాకర్ రెడ్డి విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు ఆ గ్రామానికి వెళ్లి స్కూల్ ఆవరణంలోఅక్రమంగా నిర్మించిన ఇంటిని కూల్చివేశారు. సర్వేనెంబర్ 155 లోని ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ లోని అంగన్వాడి కేంద్రం నందు అక్రమంగా ఇల్లు నిర్మించుకుని ఉన్నారు. అందులో ఆదిరెడ్డి కుటుంబ సభ్యులకు రెండు పెద్ద భవంతులు ఉండడమే కాక చిట్లూరుగ్రామ సర్వేనెంబర్ 89/1 లేఔట్ లోని 16 17 ప్రభుత్వం వారు ఇంటి పట్ట పట్టాలు కూడా ఆదిరెడ్డి కుటుంబ సభ్యులు పట్టాలు పొందువున్నారు స్కూలు కాంపౌండ్ లోపల నిర్మించిన ఇంటికి సంబంధించి హౌసింగ్ ద్వారా అక్రమంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా హౌసింగ్ లోరుణం బిల్లు తీసుకొని ఇంటిని నిర్మించుకున్నారు. అక్రమంగా నిర్మించిన ఇంటికి ఎలాంటి అనుబంధ ధృవపత్రాలు తాసిల్దార్ కార్యాలయంలో మంజూరు




చేయకపోవడంతో ఆ ఇంటిని అక్రమ నిర్మితంగా అయిందని స్కూల్ కాంపౌండ్ నందు ప్రభుత్వ భూములు ఆక్రమించిన ఇంటికి సంబంధించి చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విద్యాశాఖ అధికారులు పంచాయతీరాజ్ అధికారుల సమక్షంలో కూల్చివేయడం జరిగింది తని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## "అన్నమాచార్య" కథలు (పార్ట్ 1)

**(మొదటి పేజీ తరువాయి)** "గొప్పవాళ్లమై" పోతామని భావించిన ఆయన అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాక నోట్లోనూ మట్టిగొట్టారు. రెవెన్యూ రికార్డులు మార్చేసి, లేకుండా చేసి ఆ ఊరి చెరువులో పట్టా భూములను సృష్టించి అందులో అన్నమాచార్య పేరిట విద్యాసంస్థలు నడుపుతున్నారు. అలాగే తాళ్లపాకలో ప్రతిష్టింపజేయాల్సిన అన్నమాచార్య 108 అడుగుల విగ్రహం, థీం పార్కు, హరిత హోటళ్లను ఊరికి మూడు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయించాడు. ఫలితంగా అన్నమాచార్యుని విగ్రహం రోడ్డు పక్కన అందమైన బొమ్మగా మిగిలిపోయింది. అక్కడే ఏర్పాటు చేసిన థీంపార్కు ఏమాత్రం ఏమారినా రసికప్రియుల రాసలీలలకు, మందుబాబుల ఆగడాలకు అడ్డాగా మారిపోతోంది. ఆ ప్రాంగణంలోనే నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయం అన్ని హంగులతో ముస్తాబైనా ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. పక్కనే పెట్టిన హరిత హోటల్ ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉంది. ఇప్పటికీ నామమాత్రంగానే నడుస్తోంది. హైవే రోడ్డు పక్కన అని చెప్పి ఊరికి అన్యాయం చేసినా, ఊరోళ్లకు అవమానం చేసినా ఒరిగిందేమీ లేదు. అంటే వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్నమాట. ఇంతవరకు అందరికీ కాకపోయినా చాలామందికి బాగా తెలుసు. కానీ అన్నమాచార్య విగ్రహం, థీం పార్కు, వేంకటేశ్వర స్వామి గుడి ఏర్పాటు చేసిన స్థలం ఎవరిది, టీటీడీకి ఎలా వచ్చింది అనేది మాత్రం ఎవరికీ సరిగా తెలీదు. అలాగే తాళ్లపాకలో పెట్టాల్సిన ఇవన్నీ బోయినపల్లిలో ఎలా పెట్టగలిగారు అనేది మాత్రం గండరగండులకు తప్ప మిగతా ఎవ్వరికీ తెలీదు. తర్వాతి కథనంలో ఈ వివరాలను విపులంగా తెలుసుకుందాం.

## మామిడిలో పూత, పిందె పరిశీలనకు ఉద్యాన శాస్త్రవేత్తలు

### -నివారణకు అధికారుల సలహాలు పాటించాలి






**సిద్ధవటం మేజర్ న్యూస్:** శుక్రవారం నాడు ఉద్యాన శాఖ అధికారి జయభారత్ రెడ్డి ఆధ్వర్యం లో సిద్దవటం మండలంలోని టక్కోలు,వంతాటిపల్లి,జ్యోతి,సిద్దవటం గ్రామాలలోని మామిడి తోటలను డాక్టర్. సందీప్ నాయక్,శాస్త్రవేత్త,ఉద్యాన పరిశోధన స్థానం, అనంతరాజుపేటతోపాటు పరిశీలించటం జరిగినది. జనవరి మాసంలో చాలా తోటలలో పూత ఏర్పడటం మొదలైనది. ముఖ్యంగా పూత పురుగు,పక్షి కన్ను తెగులు,తేన మంచు పురుగు,తామర పురుగు ను ఎక్కువగా గమనించటం జరిగింది. పూత పురుగు నివారణకు రోగోర్ ఏ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పచ్చి పూత దశ లో పిచికారీ చేసుకోవాలని తెలిపారు. తేనె మంచు పురుగు,తామర పురుగు నివారణకు పిందె బఠాణి సైజు వచ్చినప్పుడు బుప్రొఫుజెన్ం అసిఫేట్ ఏ 1 గ్రాము మరియు పక్షి కన్ను తెగులు,బూడిదే తెగులు నివారణకు స్కోర్ఏ0.5 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. అలాగే కాయకోసే నెలరోజుల ముందు కూడా ఇంకోసారి పిచికారీ చేసుకోవాలి .ఆర్కా మాంగో స్పెషల్ఏ5 గ్రాములు లీటర్ నీటికి కలిపి బఠాణి సైజు ఉన్నప్పుడు పిచికారీ చేసుకోవాలి.పచ్చి పూత మరియు నల్ల పూత దశలో మాత్రమే మందులు పిచికారీ చేయాలి. పూత పూర్తిగా విచ్చుకున్నప్పుడు సాధ్యమైనంత వరకు మందులు పిచికారీ చేయటం మానాలి. ఫిబ్రవరి,మార్చ్ నెలలో 10 సంవత్సరములు పైబడిన చెట్లకి 15 రోజులకి ఒకసారి తడులు ఇవ్వాలి అలాగే డ్రిప్ ద్వారా ఐతే ఒక్కో చెట్టు కి రోజుకి60-90 లీటర్లు నీటిని అందించాలని తెలిపారు.పండు ఈగ నివారణకు నిమ్మకాయ సైజు రాగానే పండు ఈగ బుట్టలను ఎకరాకు 10 చొప్పున ఏర్పాటు చేసుకోవాలి.ఈ కార్యక్రమం లో రైతు సేవ సిబ్బంది ప్రేమ్ సందీప్, వంశి,శ్రీనాథ్,ప్రేమ్ కుమార్ ,సిద్దవటం మండల మామిడి రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:**ఒంటిమిట్ట ప్రభుత్వ మెడికల్ డాక్టర్ హిమ శ్వేత సారధ్యంలో ఒంటిమిట్ట మండలం పత్రపల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి మురికి కాలువలోని మురికికుంటలో నిల్వ ఉన్న వ్యక్తపదార్థాలను బయట వేసి బ్లీచింగ్ పౌడర్ తదితర క్రిమి సంహారక మందులను పిచికారి చేయడం జరిగింది. అదేవిధంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని తొలగించడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో





ప్రభుత్వ వైద్యాధికారిని హిమ శ్వేత మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉన్నందువల్ల చలికాలం కావడం వికృత పరిణామాల దృష్ట్యా సీజన్లో వస్తున్న వ్యాధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామస్తులు తమ ఇండ్లలో తరచుగా వేపాకు, పసుపు పొగ వేస్తున్న నేపథ్యంలో దోమలు వ్యాప్తి చెందవని పూర్తిగా నశిస్తాయని రాత్రిపూట ప్రతి ఒక్కరూ దోమతెరలు ఉపయోగించాలన్నారు. కాచి వడపోసిన నీళ్లు క్రమం తప్పకుండా ఉపయోగించాలన్నారు. ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వ్యాధులు సోకినట్లయితే తప్పనిసరిగా ఒంటిమిట్ట వైద్యశాలకు వచ్చి చికిత్స తీసుకోవాలన్నారు. ఎల్లప్పుడూ మండల ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. కీటక జనిత వ్యాధులు ఏ విధంగా వస్తాయి ఒకవేళ వ్యాధులు సంక్రమిస్తే ఆ వ్యాధులు ఏ విధంగా నయం చేసుకోవాలి అనే అంశం పైన గ్రామ ప్రజలతో చర్చించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది .అనంతరం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులు పాల్గొని వైద్యం సద్వినియోగం చేసుకున్నారు. సిబ్బంది వైద్య చికిత్సలు నిర్వహించి నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.డి. ఐ. సుబ్బరాయుడు, సి హెచ్ ఓ నాగరాజరావు, వైద్యశాల సూపర్వైజర్ మహబూబ్ బాషా, ఏఎన్ఎం, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేవి పల్లిలో జాతీయ బాలికా దినోత్సవం



**కేవి పల్లి మేజర్ న్యూస్:** కెవి పల్లి మోడల్ స్కూల్ నందు జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ప్రశాంతమైన రేపటి కోసం బాలికల సాధికారత అనే అంశంపై బాలికలతో చర్చించడం జరిగింది. ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు విద్యా పోషకాహారం బాల్య వివాహాలు చట్టపరమైన హక్కులు మరియు వైద్య సంరక్షణ రక్షణ గౌరవం వంటి సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది. బేటి పడావో బేటి బచావో గురించి వివరించడం జరిగింది. బాలికల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.నిర్బంధ విద్య మరియు ఫోక్స యాక్ట్ మరియు చైల్డ్ లేబర్ వంటి విషయాల గురించి వివరించడం జరిగింది. దేశాభివృద్ధికి బాలికల యొక్క విద్య ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. 1098,112,181, హెల్ప్ లైన్ నంబర్స్ చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అన్నపూర్ణ మరియు మహిళా పోలీస్ శివకుమారి రెడ్డమ్మ అంగన్వాడి వర్కర్స్,స్కూల్ ప్రిన్సిపాల్ మ్ రెడ్డి ప్రదీప్,టీచర్స్ పాల్గొన్నారు.

# హక్కులపై బాలికలు అవగాహన కలిగి ఉండాలి




**పుల్లంపేట, మేజర్ న్యూస్:**పుల్లంపేట మండలం జాగువారిపల్లి పంచాయితీ కస్తూరిబా గాంధీ స్కూల్ నందు జాతీయ బాలికా దినోత్సవం ను పంచాయితీ పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లు,మరియు మహిళా పోలీస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాలికలకు సమాజం లో విద్య,సంరక్షణ,ఆరోగ్యం ,హక్కులు గురించి తెలియచేశారు, ఈ జాతీయ బాలికా దినోత్సవం 2008సంవత్సరం ,జనవరి 24 న నిర్వహిస్తారు అని,ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా బాలికలకు అవగాహన సదస్సు లను ఏర్పాటు చేస్తారు అని,బాల్య వివాహాలు జరగకుండా బాలికలలో అవగాహన కల్పించడం జరిగింది.అలాగే జనవరి 24 ,1966 సం"మన ఇందిరాగాంధీ మొదట సారి ప్రధాని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు,కావున ఆ విశేషానికి గుర్తుగా ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటాము,అలాగే ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ గారు భేటీ బచావో భేటీ పడావో లాంటి పథకాన్ని ప్రవేశ పెట్టారు అని బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ టీచర్లు,అంగన్వాడి టీచర్లు సి.ఆశలత, కె. శ్రీదేవి, పి. రోజా,వై.జయలక్ష్మి, కె. శ్రీలత, వై. రమాదేవి,మరియు కనకమ్మ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



**సిద్ధవటం మేజర్ న్యూస్:** సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి, బాలికల పట్ల విద్య, పోషణ ,చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష తెలియజేశారు. ఈరోజు స్థానిక శ్రీ నలంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు రామకేశవ అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షను చూపరాదని నేడు అన్ని రంగాలలో వాళ్ళు చక్కగా రాణిస్తున్నారని, భ్రూణ హత్యల నివారణకు సమాజంలో చైతన్యాన్ని పెంచేందుకు చట్టాల అమలుకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నిర్భయంగా, గౌరవప్రదంగా, సంకోచరహితంగా తనను తాను శక్తి స్వరూపిణిగా వ్యక్తీకరించుకోగలిగే అవకాశం ప్రతి బాలికకు ముఖ్యంగా గ్రామీణ బాలికలకు దక్కాలని జనవిజ్ఞాన వేదిక అభిలషిస్తుందని జిల్లా అధ్యక్షులు సమీర్ బాష తెలిపారు. మండల అధ్యక్షులు రామకేశవ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ ఆమోదిస్తూ తక్షణమే చట్టం చేయాలని నిర్భయ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. ఆ తర్వాత "జాతీయ బాలిక దినోత్సవం" కరపత్రాలను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష, మండల అధ్యక్షులు రామకేశవ, పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పిచ్చి మొక్కలను తొలగించిన వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ సభ్యులు



రాజంపేట,మేజర్ న్యూస్: రాజంపేట క్రీడామైదానంలోని వాకర్స్ ట్రాక్ చుట్టూ మొలచి ఉన్న పిచ్చి మొక్కలను వాకర్స్ ఇంటర్నేషనల్ 302 సభ్యులు శుక్రవారం డోజర్ యంత్రంతో శుభ్రం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ, పరిసరప్రాంత వాసులకు ఆరోగ్యం సాధనలో భాగంగా నడక కోసం అణువుగా ఉండే ఈ క్రీడామైదానంలో ఇటీవల పిచ్చిమొక్కలు మొలచడంతో వాకర్స్ వాకింగ్ చేసేందుకు అణువుగా డోజర్ యంత్రంతో పిచ్చిమొక్కలను తొలగిస్తున్నామన్నారు రాజంపేట పట్టణ,గ్రామీణ, పరిసరప్రాంత వాసులు ఆరోగ్యంగా ఉండలాన్నదే వాకర్స్ ఇంటర్నేషనల్ 302 సభ్యుల ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో వాకర్స్ఇంటర్ నేసనల్ ట్రస్ట్ బోర్డు సభ్యులు వాకర్ కొండూరు శరత్ కుమార్ రాజు, అధ్యక్షులు కె. సుబ్బరామరాజు, ట్రెజరర్, తెలుగుదేశం ఏ. వెంకటయ్య, ఎం జి ఎఫ్. సభ్యులు, సుబ్బరాజు, మోహన్ రాజు, శంకర్ రాజు, సురేష్ రాజు, సురేష్ శ్రీధర్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 24 మార్చ్ చలో పార్లమెంట్ ను విజయవంతం చేయండి




**పీలేరు మేజర్ న్యూస్:** రవాణా వ్యవస్థను కార్పొరేట్లకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఏపీఎస్ఆర్టీసీ ఎస్.డబ్ల్యూ.ఎఫ నాయకులు అన్నారు. శుక్రవారం పీలేరు ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు వారు ఎస్.డబ్ల్యూ.ఎఫ ఆధ్వర్యంలో గెట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రవాణా వ్యవస్థను కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే 2024 డిసెంబరులో కేంద్ర ప్రభుత్వం పిఎం ఇ-బస్ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఆర్టీసిని ప్రైవేటీకరణ చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఈ పథకం అమలులో భాగంగా విద్యుత్ బస్సుల పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలను, కార్పొరేట్లను ఆర్టీసిలోకి చొప్పించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. కేంద్ర నిర్ణయాలకు అనుకూలంగా 2029 నాటికి 100 శాతం ఆర్టీసి బస్సులను విద్యుత్ బస్సులుగా మార్చాలంటూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెంబరు 88ని గత నెల 11న విడుదల చేసిందని గుర్తు చేశారు. ఏపీఎస్ ఆర్టీసీలో ఇప్పటికే 11,216 బస్సులు ఉండగా, 2,751 అద్దె బస్సులు ఉన్నాయని, అందులో 100 విద్యుత్ బస్సులు ఉన్నాయని చెప్పారు. విద్యుత్ బస్సుల్లో ఒక్క ఆర్టీసి ఉద్యోగి కూడా పనిచేయడం లేదని, ఇకముందు 750 విద్యుత్ బస్సులు వస్తే, ఆర్టీసిలో 3,700 వరకు ఆర్టీసి ఉద్యోగులు, డ్రైవర్లు, మెకానిక్లు, కండక్టర్లకు ఉద్యోగ భద్రత ఉండదని, కార్మిక సంఘాలు ఆందోళన చందే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2029 నాటికి అన్నీ ప్రైవేటు విద్యుత్ బస్సులే ఉంటాయని, ఆర్టీసి ఉద్యోగుల ఉద్యోగాలకు భద్రత ఉండదని, అంతేకాకుండా ప్రయాణ ఛార్జీల భారం సామాన్యులపై పడే అవకాశాలు ఉన్నాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ బస్సులకు కేంద్రం ఇచ్చే రాయితీలను ఆర్టీసిలకే ఇవ్వాలని, విద్యుత్ బస్సుల నిర్వహణ నేరుగా ఆర్టీసికే అప్పగించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్.డబ్ల్యూ,ఎఫ జోనల్ సెక్రెటరీ సి. భాస్కర్, పీలేరు డిపో అధ్యక్షులు కెసిఎస్ రెడ్డి, డిపో కార్యదర్శి హెచ్ఎం. బాబు, డిపో కమిటీ సభ్యులు ఎంసి శేఖర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై మాజీ మంత్రి పరిటాల రవి పోరాటం అజరామరం

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఆర్.జె.వెంకటేష్ వెల్లడి





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం, తెలుగుదేశం పార్టీ కోసం ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించిన నాయకుడు,మాజీ మంత్రి పరిటాల రవి అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.పరిటాల రవి 20వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరగని కృషి చేసిన పరిటాల రవి పోరాట పటిమను చూసి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారన్నారు. ఎమ్మెల్యే,మంత్రిగా ప్రజలకు ఆయన విశేషమైన సేవలు అందించారన్నారు.అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుడుగా మంత్రిగా బడుగు,బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఉద్యమకారుడిగా సొంత భూములను పేదలకు పంచిన వ్యక్తి అని కొనియాడారు.ధర్మవరంలో మహిళలకు అండగా నిలిచి అరాచక శక్తులుపై పోరాటం చేశారని గుర్తు చేశారు.స్వర్గీయ ఎన్టిఆర్ పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చి అనంతపురం జిల్లాలతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు.నేడు ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయిన ఆయన చేసిన సేవలతో ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి,షంషీర్,నాదెళ్ల శివన్న,కలకడ వేణుగోపాల్,బోయపాటి మదనమోహన్,నిమ్మనపల్లి మండల టిడిపి అధ్యక్షులు వెంకటరమణ,నాదేళ్ల రమేష్,మాజీ సర్పంచ్ లక్ష్మన్న,వెంకటరమణ నాయుడు,లారీ సుధ,కంచర్ల శ్రీనివాసులు నాయుడు,విజయమ్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి పెన్షన్స్ కార్యవర్గం ఎన్నిక

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి తాలూకా యూనిట్ కారు పెన్షన్ కార్యవర్గ కార్యవర్గ ఎన్నిక శుక్రవారం ఎన్జీవో యోమ్ లో నిర్వహించారు ఎన్నికకు జిల్లా అధ్యక్షుడు మరియు కార్యదర్శిలు పాల్గొన్నారు లక్కిరెడ్డిపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులుగాను విశ్వనాథ ప్రధాన కార్యదర్శిగా వీరవల్లి వెంకటరమణ కార్యవర్గము ఎస్ ఎం భాష చిన్న రెడ్డన్న జమీల్ తదితర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమణయ్య బలరామరాజు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ప్రసాదు నరసింహులు తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికల వెంకటరమణ గతంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నో పదవులు నిర్వహించారు ఈయన ఎన్నికకు కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తపరిచారు.



## వేసవి కాలంలో నీటి కొరత నివారణకు చర్యలు తీసుకోండి

**- ఎంపీడీవోకు సిపిఐ నాయకుల వినతి**



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువు మండలం, వేసవికాలం వస్తుండడంతో ముందస్తుగా త్రాగునీటి కొరతను నివారించాలంటూ, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ములకలచెరువు మండల అధ్యక్షుడు అంజనప్ప శుక్రవారం ఎంపీడీవో హరినారాయణకు వినతి పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా అంజనప్ప మాట్లాడుతూ మండల పరిధిలోని రామాపురంలో నీటి కొరత ఉందని,పంచాయతీ వారు పది రోజులకుగాని నీరు వదలడం లేదని సమస్యకు పరిష్కార మార్గం కావాలని కోరారు.ములకలచెరువు మండలం,అడవినాయనచెరువు పల్లెలో ఐదు రూపాయలకు త్రాగునీటిని శ్రీనివాసులు రెడ్డి అనే వ్యక్తి విక్రయిస్తున్నాడని, శ్రీనివాసులు రెడ్డి సరైన సమయానికి ఉండకపోవడంతో అడివినాయన చెరువుపల్లి ప్రజలు త్రాగునీరు లేక బోరు నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.కావున నరసింహా రెడ్డిని తక్షణమే తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా మండల ఎంపీడీవో హరినారాయణను కోరారు.కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ సహాయ కార్యదర్శి కదిరి రమేష్ బాబు,ఎల్లప్ప,కిష్టప్ప,బి.చంద్ర తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజు



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలోని ఫైర్ స్టేషన్ ప్రాంతంలో శుక్రవారం తమిళనాడుకు చెందిన వృద్ధుడు మతిస్థిమితం సరి లేక 6 రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆహారం లేక ఇబ్బంది పడుతున్న విషయం సోషల్ మీడియాలో రావడం గమనించిన స్థానిక ప్రభుత్వాసుపత్రి సుప్రిండెంట్ డాక్టర్.రాజు వెంటనే స్పందించి తన సిబ్బందితో కలిసి వృద్ధుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడంపై పట్టణవాసులు డాక్టర్. రాజు ను అభినందించారు.

## ఊటుకూరు, ఆకేపాడు రు లలో ఉచిత పశు వైద్య శిబిరాలు




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** పశు వైద్య శిబిరాల నిర్వహణలో భాగంగా శుక్రవారం రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీ పరిధిలో లో కొండపల్లి, ఊటుకూరు, గాలి వారి పల్లి, భువనగిరి పల్లెలో అలాగే ఆకేపాడు పంచాయతీ పరిధిలోని కట్టకిందపల్లి, పెద్దూరు, అర్చనపల్లి, రామి రెడ్డి గారి పల్లి గ్రామాల్లో పశు వైద్యాధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి పశువులకు, దూడలకు, మేకలకు, గొర్రెలకు, వైద్య సేవలు అందించారు ఇందులో భాగంగా 195 ఆవులకు, గేదులకు, విడుదల గోమర్ల పిచికారి మందులను పిచికారి చేశారు. అనంతరం రైతులతో రాజంపేట ప్రాంతీయ పశు వైద్య సహాయ డాక్టర్ కె. ప్రతాప్ అత్తిరాల పశు వైద్యశాల పశు వైద్యాధికారిని డాక్టర్ కె భాగ్య వతి లు రైతులకు ప్రత్యేక అవగాహన నిర్వహించి పశువులు జీవాలలో వచ్చే వ్యాధులపై వాటి నిర్వాహన చర్చపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన పశు వైద్య శిబిరాలలో 28 65 పశువులకు జీవాలకు సంబంధించిన సంబంధిత రైతులకు నటన నిర్వహణ మందులను అందించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎం వరదయ్య, జేవి ప్రియాంక, హెచ్ ఏ రాజేంద్ర, ఏ హెచ్ ఏ పవన్ కళ్యాణ్, ఏ హెచ్ హెచ్ గంగరాజు, ఏ హెచ్ ఏ సుదర్శన్ రెడ్డి, ఏవి వెంకటసుబ్బయ్య, ఎల్ ఎస్ ఏ ఆనంద్ బాబు, విఎల్ ఓ తదితరులు రావాలా పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**-ఎంపీడీవో భానుమూర్తి రావు**

**కలికిరి మేజర్ న్యూస్ :** శనివారం జరిగే సర్వసభ్య సమావేశం లో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తి రావు కోరారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించే సర్వసభ్య సమావేశంలో మండలఅభివృద్ధి, సమస్యల పట్ల చర్చ జరుగుతుందని



ఆయా గ్రామ పంచాయతీ విషయాలపట్ల అధికారులు పూర్తి సమాచారం కలిగి ఉండి, సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు.

## పట్టణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

**- మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా స్పష్టం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** స్థానిక టౌన్ హాల్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా),హెూం ట్రయాంగిల్,మదనపల్లె పురపాలక సంఘం సంయుక్త ఆద్వర్యంలో వివిధ రకాలైన సేవలు అందించే వారు అనగా ప్లంబరు,పెయింటింగ్,కార్పెంటర్లు,ఎలక్ట్రిషియన్లు,ఏసి రిపేరు,గ్లీజర్ రిపేరు టీవీ,రిఫ్రిజిరేటర్,వాషింగ్ మిషన్ రిపేరుచేసే వారు,బ్యూటిషియన్ (పురుషులు మరియు స్త్రీలు) మొదలగు సేవలు అందించే వారిని గుర్తించే సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేస్-1 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ రంగాల్లో సామర్థ్యం కలిగిన వారిని గుర్తించి,ఆయా రంగాల్లో వారిని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఇందులో నమోదు చేసుకొన్న వారికి నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఎన్.ఎస్.డి.సీ ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లతోపాటు అర్హత పొందిన వారికి హెూమ్ ట్రయాంగిల్ ప్లాట్ ఫారం ద్వారా వీరిని ఆన్ బోర్డు చేయుట ద్వారా జీవనోపాధి కల్పించబడుతుందన్నారు.చేతివృత్తుల వారిని ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.ఈ అవకాశాన్ని పట్టణంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఇది చక్కటి అవకాశమన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,కమీషనరు ప్రమీళ,మెప్మా సి.యం.యం మధుసూదన్ రెడ్డి,టిడిపి నాయకులు షంషీర్,కలకడ వేణుగోపాల్,కంచర్ల మల్లికార్జున నాయుడు, పూలకుంట్ల హరిబాబు,మంజునాథ్,సీవోలు,ఆర్పీలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో ఘనంగా ఐఈటిఈ స్టూడెంట్ ఫోరం ప్రారంభోత్సవం





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ ) విభాగం వారు ఐఈటిఈ (ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ల సంస్థ) స్టూడెంట్ ఫోరం (ఐఎస్ఎఫ్)ను ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి వెల్లూరులోని వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో ఎంబెడెడ్ టెక్నాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీనియర్ గ్రేడ్ -2) మరియు ఐఈటిఈ చెన్నై సెంటర్ ఈసీ సభ్యుడు డాక్టర్ డి.విజయేంద్ర బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా సాంప్రదాయకంగా దీపం వెలిగించడంతో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఈటిఈ) అనేది సైన్స్,టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్,టెలికమ్యూనికేషన్స్,కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పురోగతికి అంకితమైన భారతదేశంలోని ప్రముఖ ప్రొఫెషనల్ సొసైటీలలో ఒకటి అని,దీనిని 1953లో స్థాపించబడిందని,వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ రంగాలలో ఆవిష్కరణ,పరిశోధన మరియు విద్యను పెంపొందించడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఎలక్ట్రానిక్స్,టెలికమ్యూనికేషన్,ఐటీ మరియు సంబంధిత విభాగాల అభ్యాసాన్ని ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడంతో పాటు సాంకేతిక కార్యక్రమాలు,సెమినార్లు మరియు వర్క్‌షాప్‌ల ద్వారా నిపుణులు,విద్యావేత్తలు మరియు విద్యార్థులు తమ జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఒక వేదికగా పనిచేస్తుందన్నారు.విద్యాసంస్థలు,పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థల మధ్య పరస్పర చర్య మరియు సహకారాన్ని సులభతరం చేస్తుందన్నారు.ఐఈటిఈ విద్యార్థులు,విద్యావేత్తలు,ఇంజనీర్లు మరియు పరిశ్రమ నిపుణులతో సహా 1,25,000 కంటే ఎక్కువ మంది సభ్యులతో కూడిన విస్తారమైన సభ్యత్వ స్థావరాన్ని కలిగి ఉందని,ఇది దేశవ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా విస్తరించి ఉన్న 63 కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా పనిచేస్తుంది,దీని పరిధి మరియు ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనుభూతి చెందుతుందని ఆయన అన్నారు.ఐఈటిఈ విద్యార్థి వేదికలు (ఐఎస్ఎఫ్) విద్యాసంస్థలలో ఏర్పాటు చేయబడతాయని,విద్యార్థులు సాంకేతిక కార్యకలాపాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడానికి,ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు వృత్తిపరమైన కెరీర్‌లకు వారిని సిద్ధం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.ఎలక్ట్రానిక్స్ మరియు టెలికమ్యూనికేషన్ రంగంలో అత్యుత్తమ సహకారాన్ని గుర్తించి,వ్యక్తులు మరియు సంస్థలకు అవార్డులను ప్రదానం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్,ఈఈఈ విభాగం అధిపతి డాక్టర్ ఎ.వి.పవన్ కుమార్,సి.ఎస్.టి విభాగం అధిపతి డాక్టర్ కె.దినేష్,కో - ఆర్డినేటర్ ఆర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా బోనమల ఖాదర్ వలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా బోనమల ఖాదరవలిని నియమించినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు శుక్రవారం నాడు పేర్కొన్నారు. ఈ సందర్భంగాదాసరి సువర్ణ రాజు మాట్లాడుతూమాదిగలు చేసే న్యాయ పోరా టాలకు తన వంతుగా అండ దండలుగా నిలబడతానని ముందుకు వచ్చిన బోనమల ఖాదరవల్లి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుబోనమల ఖాదర్ వలి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన దాసరి సువర్ణ రాజుకి ధన్యవాదాలు తెలిపారు. మాదిగల పోరాటాలకు మాదిగల సమస్యల పట్ల అన్ని విషయాలలో కూడా నేను వారికి అండగా నిలబడి నేను సహాయ సహకారాల్లో ముందు ఉంటానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో అనేక కార్యక్రమాల్లో కూడా మేమంతా కలిసి మెలిసి ముందుకు కొనసాగుతాం అని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- రోడ్డు మాసోత్సవాల ర్యాలీలో డిఎస్పి పిలుపు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** హెల్మెట్ ప్రయాణం ప్రాణాలకు రక్షణ అని మదనపల్లి డిఎస్పీ కొండయ్య నాయుడు పేర్కొన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మదనపల్లె పట్టణంలో ఎన్సీసీ,స్కౌట్స్ అండ్ గౌడ్స్ విద్యార్థులు,పోలీసులు భాగస్వామ్యంతో మదనపల్లి పట్టణంలో రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు.స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణం నుంచి ఆర్టీసీ బస్టాండ్,సిటిఎం రోడ్,టౌన్ బ్యాంక్ సర్కిల్,చిత్తూరు బస్టాండ్,బెంగళూరు బస్టాండ్,మల్లికార్జున సర్కిల్,ఆనీబిసెంట్ సర్కిల్, కదిరోడ్డు సుందర్ రాజు పెట్రోల్ బంక్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఆదేశాల మేరుకు వాహన చోదకులు హెల్మెట్,సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షితమన్నారు.ఖచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు.



# భిన్న సంస్కృతుల మేళవింపు జాతీయ సమైక్యత శిబిరం

## కోఆర్డినేటర్ వెంకట్రాంరెడ్డి

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: మైసూర్‌లో జనవరి 16 నుండి 22 వరకు జరిగిన జాతీయ సమైఖ్యత శిబిరంలో యోగి వేమన విశ్వ విద్యాలయ వలెంటీర్ల బృంద నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి తద్వారా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని పెంపొందించారని వైవీయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వెంకటరామి రెడ్డి అన్నారు. పిఓ డాక్టర్ పి.వి. కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లిన బృందాలకు రాష్ట్ర సంస్కృతిని, నాగరికతను, వైభవాన్ని వివిధ నృత్యాలు, ప్రదర్శనలు, పాటలు, ఆటల ద్వారా వివిధ రాష్ట్రాలకు పరిచయం చేశారు. భిన్న రాష్ట్రాల వాలెంటీర్స్ గుజరాతి, మరాఠీ, కేరళ, కన్నడ, తమిళ సంస్కృతుల ద్వారా, భాషా, యాస, సంస్కృతి, సమ్మేళనాలను ఆకళింపు చేసుకున్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం నకు చక్కటి నిదర్శనంగా క్యాంపుని నిర్వహీచటం తమలోని నిబిడీకృత లక్షణాలను పెంపొందించుకున్నారు. ముఖ్యంగా శ్రమదానం ద్వారా పరిసరాలను శుభ్రం చేయటం ద్వారా సామాజిక భాద్యతను అలవరిచారు. పర్సనాలిటీ డెవలప్మెంట్, క్యారెక్టర్ బిల్డింగ్, స్ఫూర్తి ప్రదాతలు స్వామి వివేకానంద, మహాత్మ గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నాయకుల జీవిత విశేషాలు- యువత ఆదర్శం, జాతీయ సమైక్యత - యువత




పాత్ర, ఆరోగ్యం, ఆదర్శాలను వివరించారు. డ్రగ్ అబ్యూస్, మహిళా సాధికారత, క్యాన్సర్ అవగాహన తదితర అంశాల పట్ల ప్రతేక కార్యక్రమాలను నిర్వహించరు. యోగివేమన విశ్వ విద్యాలయ విద్యార్థులు గ్రూప్ డాన్స్, సోలో డాన్స్ లో నాగార్జున కళాశాల విద్యార్థి మహేశ్వరి 2 వ స్థానం, మరియు పాటల పోటీలలో ఎస్ కే అర్ మహిళా కళాశాల విద్యార్థి జలజ శ్రీ మంచి ప్రతిభ కనపరచటం ద్వారా జాతీయ స్థాయిలో రెండవ స్థానం లో నిలిచి బహుమతులను అందుకున్నారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణా రెడ్డినిను అభినందించారు.

# ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే సుధల నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయండి

## వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు,

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ, డి.సి గోవింద్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం లోని పార్టీ ప్రజాప్రతినిధులతో జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్‌రెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఇరువురు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలిచ్చి అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత 8 నెలలుగా హామీలను నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ప్రతిరైతుకు పెట్టుబడి నిధి కింద రూ.20వేలు సహాయం చేస్తామని చంద్రబాబు చెప్పారని, ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి ద్వారా రూ.18వేలు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారన్నారు. తల్లికి వందనం పథకం అమలుకు పంగనామాలు పెట్టారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎగనామం పెట్టారంటూ ఎద్దేవా చేశారు. జాబ్ క్యాలెండర్ అమలు మాటే ఎత్తడం లేదంటూ మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి ఏ పథకం అందకపోతుండడం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో విద్యుత్చార్జీలను పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారని తెలియజేశారు. బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధాల నాయకత్వంలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. పార్టీ కోసం కష్టపడీ పని చేసే వారికి వైఎస్సార్ సీపీ లో సుముచిత స్థానం లభిస్తుందని అన్నారు. వివిధ పదవుల్లో నూతనంగా నియమితులైన వారు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు,వివిధ పదవుల్లో నూతనంగా నియమితులైన వారు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి , ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



లకు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మండల కన్వీనర్లు సీఎం భాష, సాగిలి సుదర్శన్, రవికుమార్ రెడ్డి, ముడమాల ప్రభాకర్ రెడ్డి, సుందర్ రామి రెడ్డి, హనుమంత్ రెడ్డి, ఎంపీపీ నారాయణ, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, జిల్లా అనుబంధం విభాగాల అధ్యక్షులు రాజీవ్, రాళ్లపల్లి నరసింహులు, రమేష్ బాబు, చిత్తశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్ధారెడ్డి,మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, కలసపాడు ఎంపీపీ నారాయణ, జడ్పిటిసిలు గురివిరెడ్డి, ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలు ఇషాక్, ముర్తుజ, గురప్ప, రామచంద్రారెడ్డి, మాజీ ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి, చిత్తగిరి ప్రణీత్ రెడ్డి జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికాదినోత్సవం

లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని లింగాల గ్రామంలోని హైస్కూల్ ఆవరణంలో బాలికల దినోత్సవం సందర్భంగా లింగ వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్ తెలిపారు. ఒకప్పుడు ఆడపిల్ల పుడితే ఇంట్లో మహాలక్ష్మి పుట్టిందని ఆనందించేవారు, కానీ నేడు ఆడపిల్ల భూమిమీదకు రాకుండానే భ్రూణహత్యల రూపంలో వారిని అంతమొందిస్తున్నారని, ఈఅంతరాన్ని దాటి కళ్ళుతెరిచి భూమిమీదకు వచ్చిన ఆడపిల్లలపై అడుగడుగునా వివక్షత ప్రదర్శిస్తున్నారని, ఈపరిస్థితుల్లో మార్పురాకపోతే జనాభా సమతుల్యత దెబ్బతిని, జనజీవనం అస్తవ్యసమవుతుందని, కావున భ్రూణహత్యలను అరికట్టి, మహిళావివక్షతను రూపుమాపి, స్త్రీని గౌరవించే వ్యవస్థ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని లింగాల జిల్లాపరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ బాలికా దినోత్సవాని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, అంగన్వాడి సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మి తదితరులు విద్యార్థులకు బాలికాదినోత్సవ ప్రాముఖ్యత, పౌష్టికాహార ప్రాధాన్యత, డయల్ 1098 , మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా నిర్భయ, దిశ, ఫోక్సోచట్టాల పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం బేటీ బచావో, బేటీ పడావో అనే నినాదాలతో హైస్కూలు విద్యార్థినులచే లింగాల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు కేవలం



930 మంది మాత్రమే మహిళలు ఉన్నారని, ఇది అత్యంత ఆందోళన కలిగించే అంశమని, మహిళల్లో నిరక్షరాస్యత, పౌష్టికాహారలేమి, బాలికల అక్రమరవాణా, మహిళలపై అత్యాచారాలు తదితర కారణాలవల్ల దేశ భవిష్యత్తు అంధకారమవుతోందని, అందుకే బాలికల విద్య, పోషకాహారం, ఆరోగ్యం, బాలికల అక్రమరవాణా, బాల్యవివాహాల నియంత్రణ, తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2008 జనవరి 24 నుండి ప్రతియేటా జాతీయ బాలికాదినోత్సవం నిర్వహిస్తోందని, ప్రధాని నరేంద్రమోడీ బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమం ద్వారా మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విద్యా సహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ సుగుణ, శిరీష, అరుణ, నాగేశ్వరి, వనజ లక్ష్మి, హైస్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వేముల మండలంలో రైతు బిడ్డ నుంచి డాక్టర్ వరకు



వేముల మేజర్ న్యూస్::వేముల మండలంలోని వేల్పుల గ్రామానికి చెందిన ఒక నిరుపేద సామాన్య రైతు కుటుంబానికి చెందిన చిలకల రామకృష్ణయ్య కుమారుడు డాక్టర్ చిలకల జ్వితేష్ ప్రతిష్టాత్మక వైద్య కళాశాల ప్రభుత్వ దంత వైద్య కళాశాల (రిమ్స్ కడప) లో బిడిఎస్ పూర్తి చేసినందుకు గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ చేతుల మీదగా డాక్టర్ పట్టా ను శుక్రవారం అందుకోవడం జరిగింది.వివరాల్లోకి వెళితే సామాన్య రైతు కుటుంబం కి చెందిన చిలకల జ్వితేష్ వేల్పుల గ్రామంలో మొట్టమొదటి డెంటల్ డాక్టర్ కావడం తో కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అతనిని అభినందించారు.ప్రతి ఒక్కరూ కష్ట పడి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని,అందరికీ జ్వితేష్ ఆదర్శమని అన్నారు

# కలసపాడు మండలం నకు ఆధార్ సెంటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలానికి వెంటనే ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు పబ్లిసిటీ ఆఫీసర్ పి. పనిరావు. ఆఫీస్ సెక్రటరీ జి శ్రీనివాసులు డిమాండ్. మండలంలో ఒక్క ఆధార్ సెంటర్ లేక తీవ్ర ఆందోళనకు ప్రజలు గురవుతున్నారని మండల ప్రజలు పోరుమామిళ్ల పట్టణానికి రావాల్సి వస్తుందని. మండలంలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు ఆందోళన చెందుతు కలసపాడు మండలంలో ఆధార్ సెంటర్లు లేక పోరుమామిళ్ల పట్టణమునకు దాదాపు 11 కిలోమీటర్లు. వచ్చి పడిగాపులు కాస్తున్నారు చిన్నపిల్లలను ఎత్తుకొని ఆధార సెంటర్ల వద్ద ఇబ్బందులకు గురవుతున్నామని. కలసపాడు మండలంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని వారి ఆవేదనను వ్యక్తం చేయడం జరిగినది. అధికారులు నిర్లక్ష్యం వలన ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. వెంటనే జిల్లా అధికారులు స్పందించి కలసపాడు మండల%శీ% టౌన్ నందు వెంటనే ఆధార సెంటర్లను ఏర్పాటు చేయాలని కలసపాడు మండల ప్రజలు మా దృష్టికి తీసుకురావడం. జరిగినది ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కలసపాడు మండలం నకు ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందన్నారు.

# అన్ని రంగాల్లో బాలికలను ప్రోత్సహిద్దాం

## ప్రథమ్ ఐటిసి జిల్లా కోఆర్డినేటర్ స్వరూప



రాజుపాళెం, మేజర్ న్యూస్: బాలికల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహించాలని ప్రథమ్ ఐ టిసి జిల్లా కోఆర్డినేటర్ స్వరూప అన్నారు శుక్రవారం సెక్టర్ పరిధిలోని కొత్రపాడు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ స్వరూప మాట్లాడుతూ బాలికల సంరక్షణ విద్యను అందించి వారి శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు వారి భద్రతతో పాటు మెరుగైన అవకాశాలను అందించాలన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి విజయేశ్వరి కొత్రపాడు సెక్టార్ పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంపై హర్షం



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని జీవో విడుదల చేసిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు చేలియజేసిన ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య. రాష్ట్రంలో ఇటీవల నూతనంగా అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆర్యవైశ్యల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మ దినోత్సవాన్ని అధి కారికంగా నిర్వహించాలని జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమాన్ని ఆనంద ఉత్సవాల మధ్యన అధికారికంగా ఈనెల 31వ తేదీ నిర్వహించుకోవాలని సూచించారు ఈ జీవో విడుదల కావడానికి సహకరించిన ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాజేష్‌కి కూటమి నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## లింగ వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**లింగాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికాదినోత్సవం**
**జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్**




లింగాల, మేజర్‌న్యూస్ : జాతీయ బాలికా దినోత్సవాని పురస్కరించుకొని మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో లింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, అంగన్వాడి సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మి తదితరులు విద్యార్థులకు బాలికాదినోత్సవ ప్రాముఖ్యత, పౌష్టికాహార ప్రాధాన్యత, డయల్ 1098, మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా నిర్భయ, దిశ, ఫోక్సో చట్టాల పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం బేటీ బచావో, బేటీ పడావో అనే నినాదాలతో హైస్కూలు విద్యార్థినులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు కేవలం 930 మంది మాత్రమే మహిళలు ఉన్నారని, ఇది అత్యంత ఆందోళన కలిగించే అంశమని, మహిళల్లో నిరక్షరాస్యత, పౌష్టికాహారలేమి, బాలికల అక్రమరవాణా, మహిళలపైఅత్యాచారాలు తదితర కారణాలవల్ల దేశ భవిష్యత్తు అంధకారమవుతోందని, అందుకే బాలికలవిద్య, పోషకాహారం, ఆరోగ్యం, బాలికలఅక్రమరవాణా, బాల్యవివాహాల నియంత్రణ, తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2008 జనవరి 24 నుండి ప్రతియేటా జాతీయ బాలికాదినోత్సవం నిర్వహిస్తోందని, ప్రధాని నరేంద్రమోడీ బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమం ద్వారా మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ సుగుణ, శిరీష, అరుణ, నాగేశ్వరి, వనజ లక్ష్మి, హైస్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం మాజీ ఎంపీటీసీ అల్లూరి రెడ్డి మృతి



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం గ్రామానికి చెందిన యనమల అల్లూరి రెడ్డి (61) ఇక లేరనివారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల అనారోగ్య కారణంగా కడప శ్రీకర హాస్పిటల్ నందు వైద్య చికిత్సలు పొందుతున్న అల్లూరు రెడ్డి ఆరోగ్య పరిస్థితి క్షీణించడం వల్ల శుక్రవారం ఉదయం 10 గంటలకు మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో ఎంపిటిసి గా ఉంటూ రాజకీయ రం గంలో దివంగత మాజీ మంత్రి వర్యులు బిజి వేముల వీరారెడ్డి ముఖ్య అనుచరుడు గా రాజకీయ రంగంలో ముఖ్యపాత్ర పోషించారు. తదనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత కొనిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డి ఆశీస్సు లతో ముఖ్య అనుచరుడుగా అల్లూరి రెడ్డి ఉన్నారని గ్రామస్తులు బంధువులు తెలిపారు. పలువురు నాయకులు గ్రామ ప్రజలు ఆయన మృతి పట్ల సంతా పం వ్యక్తం చేశారు.

## నారాయణ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి



పులివెందుల, మేజర్ న్యూస్ : అనంతపురం నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి చరణ్ గురువారం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నారాయణ సంస్థ వైఖరిని ఖండిస్తూ తగు చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రామ లక్ష్మణ్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీ రాజకీయాల కోసం కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకునేది ఏమైనా ఉందా లేదా అని సీఎం చంద్రబాబునాయుడునుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని వారు డిమాండ్ చేశారు.

## తపాలా ఉద్యోగుల సమస్యల సాధనకు కృషి చేస్తా

**జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి శివాజీ**



జమ్మలమడుగు రూరల్,మేజర్‌న్యూస్: శుక్రవారం నాడు స్పెషల్ డ్రైవ్‌లో జాయిన్ అయిన ఢిల్లీ పోస్టమాన్‌ల సమస్యలపై వెంటనే చొరవ తీసుకొని పరిష్కరించే విధంగా సి పీ ఎంజి, డిపిఎస్ ఉన్నత అధికారులతో సమస్యల పై చర్చించి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎఫ్ఎన్‌పిఓ జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ పత్రిక ముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో పోస్ట్ మాన్ బీట్ సమస్యలు, ట్రాన్స్ఫర్‌లు, బీట్ కుదింపు సమస్యలపై ఉన్నత అధికారితో చర్చించినట్లు జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ తెలియ జేశారు. కార్యక్రమం లో శ్రీ, చిన్న కుళ్ళయప్ప, మధు, చందు జయప్రకాష్ , శ్రీను, గంగాధర్, నవీన్, సూరి, మొదలైన వారు పాల్గొన్నారు.

## ఆడబిడ్డను చదివించండి కాపాడండి




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : బాలిక విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని చిలమకూరు పీహెచ్సీ డాక్టర్లు సాయి చరిత రెడ్డి, గణేష్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని చిలమకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చట్టరీత్య భ్రూన హత్యలు నేరమని, స్కానింగ్ లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకొని ఆడపిల్ల అని తెలియగానే గర్భస్రావానికి పాల్పడుతున్నారని లింగనిర్ధారణ నిషేధ చట్టం -1994 అమలులో ఉందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంగిస్తే లింగ నిర్ధారణ పరీక్ష కోసం వెళ్లే వారు, పరీక్షలు చేసేవారు, ప్రోచాహించే వారికీ 3 నుంచి 5 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 10 వేలు నుండి రూ. 50 వేలు జరిమానా విధిస్తారని తెలిపారు. న ఆరోగ్య విద్యాధికారి నాగముని రెడ్డి తల్లి తండ్రులు ఆడ, మగ ఇద్దరు సమానమని తెలుసుకోవాలని, ఆడపిల్లను చదివించండి, ఆడపిల్లను కాపాడండి స్లోగన్ తో, అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపెర్వైజర్ సుభద్ర, ఏఎన్ఎం పుల్లమ్మ, సర్పంచ్ లక్ష్మిదేవి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, టీచర్స్ పాల్గొన్నారు



## ఆరోగ్య సిబ్బందికి లేప్రోసిపై అవగాహన కార్యక్రమం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఎస్.రవి బాబు, ఫిజియో తెరపిస్ట్ విక్టర్ మనోహర్ నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి మీటింగ్ ఏర్పాటు లేప్రోసి కార్యక్రమం పై అవగా హన కల్పించి రికార్డ్స్ పరిశీలించ్చారు. 6వ వార్డ్ నందు లెప్రసీ కేసు నిర్ధారించు సర్వే కార్యక్రమంను పరిశీలించి ప్రజలకు స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలు, కను రెప్పలు రాలి పోవడం,, కాళ్లు చేతులు తిమ్మిరులు, తెలియకుండానే బొబ్బలు రావడము, అరచేతిలో, అరికాళ్ళలో స్పర్శ కోల్పో వడము చేతి వేళ్ళు, కాలి వేళ్ళు వంకరులు తిరిగి అంగవైకల్యం రావడం జరుగుతుందని వీలైనంత త్వరలో గుర్తించడము వలన అంగవైకల్యం రాకుండా కాపాడ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమ లో డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, ఎంపీహెచ్ ఇ.ఓ.రామ ప్రతాప్, సూపర్ వైజర్ రవీంద్రనాథ్, ఏఎన్ఎమ్ సుహాసిని, ఆశా మానస పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి

**వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్ : విద్యార్థిని విద్యార్థులు యువతులు చిన్న చిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా, మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకుడు రామ్‌లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మనో ధైర్యం నింపడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు యువతులు మానసిక సమస్యలకు పరి ష్కారం ఉంటుందని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక వొత్తిల్లను తగ్గించు కోవడానికి, జ్ఞానిక శక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. రోజువారి కార్యక్రమాలు, కళాశాలలో పరీక్షలకు సిద్ధం కావడం, చదివినది గుర్తు లేకపోవడం, ఎవరైనా అవమానకరంగా గేలిచేసిన ఆత్మహత్యమే శరణ్యం అని భావించడం సరికాదని అన్నారు. తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని అన్నారు. యోగ, ధ్యానంతో మానసికంగా ఒత్తిళ్లను, ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేత-జేఈ శివ దినేష్

వేంపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణంలోని 33/11కె.విఫీడర్లోని అన్ని ప్రాంతాల్లో మరమ్మతుల కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎపిఎస్‌డిసిఎల్ జెఈ శివ దినేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఎల్.సి. తీసుకొని మర మ్మతులు చేయడం జరుగుతుందన్నారు. కావున ఆ ఫీడర్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్, బాయ్స్ హై స్కూల్, ఎస్సి కాలనీ ,కాపు వీధి, ప్రభుత్వాసుపత్రి, చైతన్య స్కూల్,పాట మార్కెట్, అమ్మవారిశాల స్ట్రీట్,టీటీడీ కళ్యాణమండపం,తదితర ప్రాంతాల్లో 25వ తేది అనగా రేపు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. దీనిపై ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# పంటలు పండించే రైతులు ఈకే వైసీ చేయించుకోవాలి

### వ్యవసాయ అధికారి ఇన్ శ్రీకాంత్ రెడ్డి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇల్లూరు గ్రామం, చిన్నాడండ్లూరు గ్రామలలో రబీ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు. వరి సాగు దాదాపు 850 ఎకరములలో చేశారని సహాయ సంచాలకులు ఏ.వి. నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎన్. శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. సహాయ సంచాలకులు ఏ.వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ వరి పొలాలు వాతావరణ పరిస్థితులు జింకు ధాతు లోపం వలన పంట ఎదుగుదలు కూడా తక్కువగా ఉండడం గమనించడం జరిగినది నివారణ కోసం జింక్ సల్ఫేట్ 33% ( చిలేటెడ్ )జింక్ ను 1 గ్రామ్ / లీటర్ నీటికి మరియు 19.19.19. ఎరువును 5 గ్రాములు/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. నాటిన 30 రోజుల వరకు 2 సెంటీమీటర్ల లోతులలో నీటిని ఉంచుకోవాలని తెలియజేశారు .30 రోజుల తర్వాత 5 సెంటీమీటర్ల తో వరకు నీటిని నిలువ ఉంచుకోవాలని తెలియజేశారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని తెలియజేశారు. రబీ పంటలైన శనగ, మినుము , నువ్వులు,వరి, పెసర, మొదలైన పంటలు పంట నమోదు చేయించుకున్న రవి పంటలను రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు .ఈ కార్యక్రమా నందు ఇల్లూరు చిన్నదండ్లూరు గ్రామ రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకుడు పాల్గొనడం జరిగినది.

# ఆడ, మగ ఇద్దరిని సమానంగా చూడాలి




వేంపల్లె, మేజర్‌న్యూస్: సమాజం బాగు పడాలంటే ఆడ, మగ ఇద్దరిని సమానంగా చూడాలని డాక్టర్ స్వాతి సాయి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, ఆరోగ్యము, సమానత్వం ద్వారా సాధికారత సాధించవచ్చు అన్నారు. సృష్టికి మూలం స్త్రీ మొదటి సంతానం అన్నారు. ఆడ పిల్లలుఉ ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ ఆడపిల్లలు పుట్టిన దంపతులు మగ సంతానం కావాలని అలోచిస్తారని చెప్పారు. ఆడ పిల్లలకు వరకట్నం ఇవ్వవలసి రావడం, కొడుకు వల్ల వంశాభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో కుటుంబ పెద్దల ఒత్తిడి వలన ఆడపిల్లలు వివక్షతకు గురి అవుతున్నట్లు చెప్పారు. కాని బాలికల మనుగడే దేశ ప్రగతి అన్నారు. కాబట్టి ఆడ పిల్లలను పుట్టనిద్దం, బ్రతక నిద్దం, చదవనిద్దం, ఎదగ నిధ్ధం అనే నినా దంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. భ్రూణ హత్యలు చేయించు కొన్న వారికి పి.సి.1994 యాక్ట్ ప్రకారం (గర్భస్థ పిండం లింగ నిర్ధారణ పరీక్షలు) రూ 10 వేలు నుండి రూ లక్ష వరకు జరిమానా విధించడంతో పాటు 3 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని చెప్పారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రోత్సాహించిన వారికి కూడా 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ 10 వేలు జరిమానా విధిస్తారని చెప్పారు. ఆడ పిల్లలను పెంచడమే భేటీ బచావో భేటీ పడావో అనే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. అనంతరం ఎంఇఓ స్టాలిన్ విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, సిహెచ్ఓ పద్మజా, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి దేవి, భారతి పాల్గొన్నారు.

# సీనియర్ రాజకీయ నాయకులు ఊటూకూరు భగవాన్ రెడ్డి మృతి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: మండల కేంద్రము లోని ఊటు కూరు వాండ్ల పల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఊటూకురు భగ వాన్ రెడ్డి గుండె పోటుతో కడప లోని తన నివాసం వద్ద మృతి చెందినట్లు ఆయన తమ్ముడు మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ సురేష్ రెడ్డి తెలిపారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉండగా వారికి వివాహాలు అయ్యాయి.ఇద్దరు కుమార్తెలు కుమారుడు విదేశాల్లో ఉండగా తండ్రి మరణ వార్త తెలిసి హుటాహుటిన బయలుదేరారు ఈ రోజు రాత్రి కడపకు చేరు కోనున్నారు. వారు వచ్చిన తరువాత ఆయన స్వగ్రామమైన ఊటూకురు వాండ్ల పల్లెలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఆయన అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# 29న వెల్లాలలో వేలం పాట

రాజుపాళెం, మేజర్‌న్యూస్: పురాతన ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన వెల్లాలలో తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు టెంకాయలు పూజా సామాగ్రి విక్రయించేందుకు ఈనెల 29న బుధవారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.వి.రమణ తెలిపారు టెంకాయలు అమ్ముకును హక్కునకు రూ50 వేలు భక్తులు సమర్పించిన తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు రూ1,00,000 కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు రూ10 వేలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు నకురూ10 వేలు డిపాజిట్ చెల్లించి పాట దారులు వేలంపాటలో పాల్గొనాలన్నారు వీటి నిర్వహణకు హెచ్చుపాట దారుడుకి ఏడాది పాటు కాలపరిమితి ఇవ్వడం జరుగుతుందన్నారుపోగుచేసి నిల్వ ఉంచిన తలనీలాలకు రూ10 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు వేలంపాట దారులు ఆధార్ పాన్ కార్డు ఏదైనా గుర్తింపు కార్డు తెచ్చుకోవాలన్నారు అన్ని వేలంపాటలకు డిపాజిట్ నగదు రూపంలో చెల్లించాలన్నారు.

# 26 న సీపీ బ్రౌన్ లో నెలనెలా సీమ సాహిత్యం

### ఆచార్య జి పార్వతి




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 140వ సదస్సును ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. ఈ 140వ సదస్సులో 'కంకంటి పాపరాజు జీవితం-సాహిత్యం' అనే అంశంపై తెలుగు ఉపాధ్యాయులు డా.. అనుగూరు చంద్రశేఖరరెడ్డి ప్రసంగిస్తారన్నారు.

# కాలువలో పడి మృతి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని మురారి చింతల గ్రామవాసి వేమయ్య గారి పకీరప్ప (85) వృద్ధుడు శనివారం నుండి కనిపించడం లేదని లింగాల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ అయ్యాడని ఫిర్యాదు చేసినట్టు వృద్ధుని బంధువులు తెలిపారు. పకీరప్ప భార్య పేరు నరసమ్మ, వీరిద్దరూ పులివెందుల లో కూతురు గంగులమ్మ దగ్గర నివసిస్తూ ఉండేవారని మతిస్థితం లేక వెళ్లిపోయారని శనివారం నుండి వెతుకుతూ ఉంటే శుక్రవారం పులివెందుల రాణి తోపు సమీపంలోని నీటి కాలువలో పడి పకీరప్ప అనే వృద్ధుడు మృతి చెందినట్టు వారు తెలిపారు. బాడీని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు.పోలీసులు విచారణ చేస్తున్నట్టు తెలిపారు.

# పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకోండి

### పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.శివజ్యోతి



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని టి చదిపిరాళ్ల గ్రామంలో నిర్వహించిన డాక్టర్ పి.రమణారెడ్డి ఏడి, డాక్టర్ ఎం. శివజ్యోతి ఆధ్వర్యంలో పశుఆరోగ్య శిబిరం నిర్వహించడం అయినది. ఈ శిబిరంలో పశు వైద్య చికిత్సలు గర్భకోశ చికిత్సలు, వ్యాధినిరోధక టీకాలు, నట్టల నివారణ మందు పంపిణి శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన సదస్సులు నిర్వహించడమైనది. ఈ శిబిరంలో116 సాధారణ చికిత్సలు , 49 గర్భకోశ వ్యాధులు చికిత్స 33 లేగ దూడ లకుమరియు 82 గొర్రెలు %ಡ% మేకలకు నట్టల మందు తాపించడం అయినది.అలాగే సాధారణ చికిత్స 24 చేయడం జరిగింది. పశువైద్యశాఖ చేపడుతున్న కార్యక్రమాల గురించి విశేష స్పందన లభించింది. పాడి రైతు సోదరులకు అవగాహన కల్పించడం అయినది. ఈ శిబిరంలో పశు వైద్య సిబ్బంది విఏఎస్, రుక్సాన, ఎల్ ఎస్ ఏ దుర్గాప్రసాద్, కీర్తన, సుధాకర్, సుబ్బరాయుడు, గోపాల్ మిత్ర, పాడి రైతు సోదరులు పాల్గొన్నారు.

# నేడు సి హెచ్ సి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

### హాజరుకానున్న ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్‌సి) ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నేడు (శనివారం) ఉదయం 11 గంటలకు ఆసుపత్రిలో జరగనున్నట్లు చెన్నూరు వైద్యాధికారి తెలిపారు.ఈ సమావేశానికి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరవుతారని తెలిపారు.ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధి పై సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# లింగాల తాసిల్దార్ ఆఫీస్ లో వీఆర్వోలకి ఓటర్ జాబితా అవగాహన

### తాసిల్దార్ ఈశ్వరయ్య



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ లో తాసిల్దార్ ఈశ్వరయ్య వారి సిబ్బందికీ ఓటర్ జాబితాల గురించి దిశాన్ దేశం వివరించారు. తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భం 25-01-2025 తేదీన ప్రతి పోలింగ్ కేంద్రములోను బి ల్ ఓ అదీనంలో పండగ వాతావరణంలో ఓటరు జాబితాను చదివి ఓటరు దారునికి వివరిస్తూ మరియు వయోవృద్ధులకు సన్మానం చేసి అలాగే 18సం.. వయస్సు గల యువకులను ఓటరు హక్కు కొరకు ప్రోత్సహించి సమావేశం నిర్వహించాలని ఆయన వారికి వివరించారు. సమావేశంలో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ ద్వారా ప్రతి గ్రామాలల్లో ఓటు అవగాహన కల్పించవలెనని బూత్ లెవల్ అధికారి(బిల్ఓ)లకు అందరికీ ఈ సమావేశం ద్వారా సూచనలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఈశ్వరయ్య, డిప్యూటీ తాసిల్దార్ నాగేంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, వీఆర్వోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికలోడు లారీల వలనే రోడ్లు గుంతలు

**వాహనదారులు గమ్యం చేరాలంటే ప్రమాదకరంగా రోడ్లు**

**గుంతల మయం అయిపోతున్న రోడ్లను పట్టించుకోని అధికారులు - అధికారులారా మా రోడ్ల వైపు చూడండి**

**అధికలోడు వేసుకొని తిరిగే సిమెంటు లారీలను ,టిప్పర్లను అదుపు చేయాలని ప్రజలు ఆవేదన**



తొండూరు, మేజర్‌న్యూస్ : ప్రతి నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి పరిస్థితి చాలా అధ్వానంగా అయిపోతున్నాయని, ఇందుకు కారణం అధికలోడు సిమెంటులారీలు, టిప్పర్లు ఈ రోడ్డుపై వెళ్లడమే కారణమని అధికారులకు తెలిసినా కూడా వారు పట్టించు కోవడంలేదని, లారీ లోడ్ కన్నా అదనంగా 20 టన్నులు 30 టన్నులు వేసుకొని వెళ్లడంతో ఈ రోడ్లు గుంతలు పడుతున్నాయని, అటుగా వెళుతున్న వాహనదారులు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల-ముద్దనూరు ప్రధాన రహ దారి మార్గమధ్యంలో తుమ్మలపల్లి నుండి ఇనగనూరు వరకు ఇనగ లూరు నుంచి మల్లెల గ్రామం దాటేంత వరకు వాహనదారులు ఏమా త్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నా యి. రోడ్లపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలతో రాత్రి వేళల్లో అటు వైపు వెళ్ళే ద్విచక్ర వాహనదారులు, వాహనదారులు గమ్యం చేరటం ప్రమా దకరంగా మారింది. ప్రతి రోజు రాత్రి, పగలు అధిక సంఖ్యలో టిప్ప ర్లు అధిక లోడుతో సిమెంటు లారీలు ఈ రోడ్లపై ప్రయానిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదకర స్థాయిలో గుంటలు ఏర్పడ్డాయి. ప్రభు త్వము ఆ గుంతలను పూడిపించినప్పటికీ మళ్లీ అధికలోడు వాహనాలు వెళ్లడంతో మళ్లీ గుంతలు పడుతున్నాయని గ్రామాల ప్రజలు అంటు న్నారు. ప్రజలు ప్రశ్నించిన ప్రతి సారి అధికారులు తూతూ మంత్రంగా గుంతలను తాత్కాలికంగా పూడుస్తున్నప్పటికి, అధిక లోడ్ లారిల వల్ల కొద్దీ రోజులకే తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఈ గుంతలలో పడి ఒక లారీ అదుపుతప్పి బోల్తా పడిన విషయం అందరికీ తెలిసినదే, గత నెలలో ఒక ఉద్యోగి భోజనానికి ఇంటికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం కూడా తెలిసి నదే, ప్రమాదాలకు గురవుతున్న ఈ రోడ్డును మాత్రం పూర్తిగా బాగు చేయకపోవడం తో పాటు అధిక లోడు లారీలను నియంత్రించాల్సిన అధికారులే లంచాలు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రని ప్రజలు అంటున్నారు. ఈ గుంతలు రోడ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించి అధికలోడు వేసుకొని తిరిగే సిమెంటు లారీలను ,టిప్పర్లను అదుపు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కడప నగర అభివృద్ధిపై దృష్టి సారించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడప అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో సమీక్ష చేశామని ఎమ్మెల్యే రెడ్డెప్ప గారి మాధవి రెడ్డి శు క్రవారం నివాసముల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.8 కోట్లతో బుగ్గవంక సుందరీ కరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అడ్డంకిగా తయారైన ఎలక్ట్రికల్ పోల్స్ తొలగింపు పై అధికారులతో చర్చించామని, ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉన్న టిడ్కోఇళ్ళకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి లబ్ధి దారులకు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేప డతున్నామన్నారు. నీటి సరఫరా, రోడ్డు, కాలువల నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. కడప నగరం చిన్నది.. జనాభా అధికం.. నగరంలో చెత్తా చెదారం పెరిగి పోతోందని, పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఇటీవల సిఎం చంద్రబాబు జిల్లా పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌పై ఒక స్పష్టమైన ఆదేశాలు ఇచ్చార న్నారు. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండటం వల్లే అనేక రోగాలకు కార ణం అవుతోందన్నారు. జబ్బులకు ప్రజలు వృధాగా డబ్బులు ఖర్చు చేస్తున్నారన్నారు. కడప నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చాలన్నదే ధ్యేయంగా ఉన్నామన్నారు. నగరంలో పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలు వెలిశాయన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఆక్రమణలు తొల గించాలని సూచించారు. ఎవరైనా ఆక్రమణలు చేస్తే ప్రజలు కూడా అడ్డుకోవాలన్నారు. గత పాలకులతో కుమ్మక్కై కొందరు అధికారులు ఇష్టాను సారంగా వ్యవహరించారన్నారు. అనుమతి లేని లే అవుట్ల పై చర్యలు తప్పవన్నారు. ప్రజలు కూడా అనుమతి లేని లే అవుట్లలో ప్లాట్లు కొనవద్దు..నష్ట పోవద్దని సూచించారు. కొందరు బడా నేతలు తమ ఆస్తులకు పన్నులు లేకుండా చేసుకున్నారని విమ ర్శించారు. నిరు పేదలు, చిన్న వర్గాల వారు పన్ను చెల్లించక పోతే ఊరుకోని అధికారులు కొందరికే ఎందుకు పన్ను మినహాయింపు ఇచ్చారన్నారు. దీనిపై వివరాలు తీయమని అధికారులను అదేశించాం. నెల రోజుల్లో పన్ను మినహాయింపు పొందిన వారిపై చర్యలు తీసు కోవాలని చెప్పామన్నారు. రెండు నెలల కొకసారి ఇక నగర అభి వృద్ధిపై సమీక్ష చేస్తాం..వచ్చే సమీక్ష నాటికి నేటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై పురోగతిని పరిశీలిస్తామన్నారు.

# స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని జీపు యాత్ర ను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్**




జమ్మలమడుగు మేజర్ న్యూస్: గత పాలకులు , ప్రస్తుత పాలకులు కడప ఉక్కు శిలాఫలకాల పరిశ్రమగా మార్చారు. పట్టణంలో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో మాట్లాడుతూ సిపిఎం కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 ఫిబ్రవరి 1, 2, 3, తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని జిల్లా వ్యాప్తంగా జిపు జాతను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మనోహర్ తెలిపారు.సిపిఎం రాష్ట్ర 27 మహాసభల సందర్భంగా కడప జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ 2025 జనవరి 30, 31వ తేదీలలో “కడప ఉక్కు- ఆంధ్రుల హక్కు” నినాదంతో “జీపు జాత” నిర్వహిస్తున్నామని తెలిపారు.కడప ఉక్కుఫ్యాక్టరీని “శిలాఫలకాల ఫ్యాక్టరీ”గా మార్చిన ఘనత టిడిపి, వైఎస్ఆర్సిపి లదేనని ఎద్దేవ చేశారు. విభజన చట్టంలోని హామీలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు పై నిర్లక్ష్యం వహిస్తున్నది అన్నారు. విభజన హామీలలో భాగమైన కడప ఉక్కు పై ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు నిర్మించలేదనీ ప్రశ్నించారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో చదువుకున్న యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక గల్ఫ్ లాంటి దేశాలకు వలసలు పోతున్నారు.మరికొందరు ఇతర రాష్ట్రాలలో పనులకు వెళుతున్నారు. కరువు తో అల్లాడుతున్న రాయలసీమ ప్రాంతంలో ఉపాధి పరిశ్రమలు చాలా అవసరం అన్నారు. అందులో ఉక్కు పరిశ్రమ లాంటి భారీ పరిశ్రమ వస్తే ఎక్కువ సంఖ్యలో యువతకు ఉపాధి లభించే అవకాశం వుంటుంది.ముఖ్యమంత్రులు అందరూ రాయలసీమ ప్రాంత వాసులేనని ముఖ్యమంత్రులు మారుతున్న వాళ్ళు వేసిన శిలాఫలకాలు మారుతున్న కడప ఉక్కు పునాది రాయి ముందుకు కదలడం లేదన్నారు. శిలాఫలకాలు సమాధిరాళ్ళ లెక్క వెక్కిరిస్తున్నాయి అన్నారు. కడప జిల్లాలోని ప్రజాప్రతినిధులు కడప ఉక్కు కోసం జిల్లా ప్రజలు పోరాడాలని కోరుతున్నారని తెలిపారు.బిజెపి తనను బలపరిచే వారిని, సైతం భయపెట్టి బెదిరించి లొంగ తీసుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాస్ పట్టణ కమిటీ సభ్యులు ఏ. వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



చెన్నూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు సామాజిక కార్యకర్త బి.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై శు క్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న,ఐసిడిఎస్ సూపర్వైజర్ గుర్రమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు.మైనర్ బాలికను వివాహం చేసుకుంటే ఫోక్స్ చట్టం కింద జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుం టున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరమని చట్టం ప్రకారం శిక్షార్హులు,బాల్య వివాహం చేసిన చేసుకున్న ప్రోత్సహించిన జైలు శిక్ష పడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ చంద్రకళ,పాఠశాల,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోలీస్ కంట్రోల్ రూమ్ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొని దాదాపు 42 సంవత్సరాల వ్యక్తి శుక్రవా రం దుర్మరణం చెందాడు. విషయం తెలుసు కున్న వెంటనే యర్రగుంట్ల పోలీసులు సం ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయమై సమీపంలో ఉన్న సిసి ఫుటేజ్ కొరకు ఆధారాలు లభించకపోవడం కోసమేరుపు. పాఠశాల విద్యార్థులు వెళ్లే సమయంలో ఇలాంటి సంఘటనలు మరి ఎప్పుడు జరగకుండా, ఈ రహదారిపై వేగ నియంత్రణ ( బ్రేక్ కట్టర్ ) పెద్దవి చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్ లో నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# బాలికా విద్యను ప్రోత్సహించాలి




చక్రాయపేట, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ బాలిక విద్యను ప్రోత్సహించాలని ఐసిడి ఎస్ సూపర్వైజర్ సుభాషిని పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వ హించారు. అలాగే విద్యార్థులతో కలిసి ఐసిడిఎస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ అమలు చేయాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఆడపిల్లలను సంరక్షిచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇంటికి ఆడపిల్లనే లక్ష్మి దేవిగా ఉంటుందన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి ఎంఈఓ 2 రవికుమార్ పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్ నాయక్, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

## సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల అర్బన్ పరిధిలోని యరగుడిపల్లె లో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, మరియు లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబెట్ పిచికారీ చేసి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ – యూనిట్ అధికారి సిద్ధయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమ కాటు వలన మలేరి యా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తా యి అని లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే–డ్రైడే ని పాటించాలని, పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో అరోగ్య కార్యకర్త నాగమణి, ఆశా కార్యకర్తలు రాజమ్మ, నవనిత పాల్గొన్నారు.

# సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం

కడప, మేజర్‌న్యూస్ : ఆసక్తికరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్టతో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక చూడండి..

# తల్లికి వందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలి

## పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన తల్లికి వందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్. తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం క్రింద ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15 వేలు ఇస్తామని టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో 83 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అందులో దాదాపు సగం మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు ఇప్పటి వరకు పథకం అమలు కాలేదని తెలిపారు. బాలికల పట్ల సమాజం వివక్ష చూపడం దురదృష్టకరమని చెప్పారు. ప్రాచీన కాలం నుండి భారతీయ సమాజంలో బాలికలకు, స్త్రీలకు ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉండేవని చెప్పారు. ఆడపిల్లను లక్ష్మీదేవిగా భావించేవారని చెప్పారు. కాని ఇటీవలి కాలంలో ఆడపిల్ల భారం అనే భావన వచ్చిందని ఇది మంచి పరిణామం కాదన్నారు. ఈ మార్పు వల్ల ఆడ శిశువుల భ్రూణ హత్యలు, పౌష్టికాహార లోపం, అనారోగ్యం, అవిద్య, బాల్య వివాహాలు, అక్రమ రవాణా తదితర రుగ్మతలు అధికమైనట్లు చెప్పారు. పర్యవసానంగా స్త్రీ పురుష నిష్పత్తిలో అసమానతలు ఎక్కువ అయినట్లు చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది మహిళలు ఉన్నట్లు చెప్పారు. 6 సంవత్సరాలలోపు వయస్సు వారిలో ప్రతి 1000 మంది బాలురకు 914 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. ఈపర్యవసానంగా రాబోవు రోజుల్లో అనేక మంది యువకులకు పెళ్లి కాకపోయే ప్రమాదం పొంచి వుందన్నారు. ఈ ప్రమాదాన్ని పసికట్టి కాంగ్రెస్ ప్రభుత్వం 2013 మే 1న బంగారు తల్లి పథకాన్ని ప్రవేశ పెట్టిందని చెప్పారు. పేద కుటుంబాలలోని బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్యను ప్రోత్సహించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులను ప్రోత్సహించడం, ఆడ శిశువుల భ్రూణ హత్యలను అరికట్టడం ఇలా బహుముఖ ప్రయోజనాలతో బంగారు తల్లి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. ఇటువంటి మంచి పథకాన్ని టిడిపి, వైకాపా ప్రభుత్వాలు రద్దు చేయడం శోచనీయం అన్నారు. ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# చిరుధాన్యాలపై అవగాహన - ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి వారు అఖిల భారత జొన్న మరియు చిరుధాన్యాల సమన్వయ పరిశోధన పథకం వారి షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక 2024–25 భాగంగా "చిరుధాన్యాలపై అవగాహన మరియు ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన" అనే అంశం మీద ఎస్సి కులానికి చెందిన 30 మందికి శిక్షణా కార్యక్రమం శుక్రవారం అనగా జనవరి 24వ తేదిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నుంచి వచ్చిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. ఎస్. కలీముల్లా చిరుధాన్యాల ఉపయోగాలు, ఆవశ్యకత, పోషకాలు, యంత్రాలు పై సంపూరణ అవగాహన కలిగించేలా కార్యక్రమంలో సుదీర్ఘంగా ప్రసంగించారు. డాక్టర్. ఎస్. కలీముల్లా మాట్లాడుతూ ఆహార సంక్షోభంతో ఉన్న కుటుంబాలు పోషకార ఒత్తిడితో బాధపడుతున్నారని, చిరుధాన్యాలు తీసుకోవటం వలన పోషకాలు పుష్కలంగా మన శరీరానికి అందుతాయని చెప్పారు. అనంతరం అధ్యాపకురాలు డాక్టర్ కీర్తి రెడ్డి చిరుధాన్యాల నుండి విలువ ఆధారిత ఉత్పత్తులు అనే అంశం మీద ప్రసంగించారు. అనంతరం అధ్యాపకుడు డాక్టర్. సాయి శ్రీనివాస్ కళాశాలలో ఉన్న ఎల్.బి.ఐ సెంటర్ లో చిరుధాన్యాల యంత్రాల పనితీరును, వివరాలను వివరించి మరియు స్వయంగా కొర్రలును శుద్ధి చేయటం, పొట్టు తీయటం, రవ్వ చేయటం ప్రదర్శన చేసి కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులుకు చూపించారు. అధ్యాపకుడు డాక్టర్. జాకిర్ బాషా కళాశాలలో చిరుధాన్యాలతో కుకీస్, కేక్ తయారు చేయు విధానం ప్రదర్శన చేసి వచ్చిన అభ్యర్థులుకు చూపించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమం కిట్, సర్టిఫికెట్లతో పాటు కొర్ర రవ్వ, రాగి మాల్ట్, మరియు జొన్న, రాగి, సజ్జలతో తయారు చేసిన లడ్డులు, చిరుధాన్యాలు సావరీస్ ఉచితంగా పంపిణి చేసారు. కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులు శిక్షణా కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకున్నామని సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల ఎల్.బి.ఐ అధికారి ఇంజనీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల పీ.డి రాజశేఖర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సాగు భూమి ఇంటి స్థలాలు ఇవ్వాలని 27 న కలెక్టరేట్ ముట్టడి : సిపిఐ

## డీకేటి మాఫియా కనసన్నుల్లో ప్రభుత్వ భూములు

జమ్మలమడుగు మేజర్ న్యూస్:జిల్లాలో అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదలకు సాగు భూమి, ఇంటి స్థలాలు సాధించేవరకు పోరాటం చేస్తామని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్డీవో కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు పాలక ప్రభుత్వాలు అర్హులైన వారికి రెండు ఎకరాల సాగు భూమి, ఇంటి స్థలాలు ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఓట్లు పొంది అధికారంలోకి రాగానే విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. పాలక ప్రభుత్వాలు ఏవైనా నిజమైన పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. అధికారులు అధికార పార్టీ నేతల కనుసన్నల్లో డీకేటి మాఫియా కు వత్తాసు పలుకుతూ రెవిన్యూ రికార్డులు తారుమారు చేసి, విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, అసైన్డు, దేవాలయ, ఈనామ్, వక్ఫ్ బోర్డు భూములనే కాకుండా స్మశానాలు కూడా ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకునేందుకు అడ్డగోలు అనుమతులు మంజూరు చేస్తున్నారని వారు ఆరోపించారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన రీ సర్వే, నిషేధిత భూముల జాబితా నుండి 22 ఏ చట్ట సవరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో పేదలను శాశ్వతంగా భూమికి దూరం చేయాలనే ఆలోచన ప్రజలు తిరస్కరించారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా అలాంటి తప్పు చేయరాదన్నారు. పేదవాడికి రెండెకరాల సాగభూమి, 3 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు అధికార పార్టీ నేతల మాటున డికెటి మాఫియాకు విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, ఆసైన్డ్, దేవాదాయ, ఈనాం, వక్స్ భూములను కట్టబెట్టి కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారు. గతంలో పొరాడి సాధించుకున్న ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అడుగడుగునా ఉల్లంఘించబడుతోంది. గత ప్రభుత్వంలో తీసువచ్చిన రీ సర్వే, 22ఎ చట్ట సవరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, వ్యవసాయ కూలీల చేతిలో ఉన్న భూములు కోల్పోయి ఒక్క



ఎకరా భూమి కూడా మిగలదు. ఆర్థిక, రాజకీయ, సామాజిక వివక్షతకు గురవుతున్న వర్గాలకు జీవితంలో స్వంత ఇండ్లు, సాగుభూమి సాధించి ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యం నెరవేరడంలేదు. గత వైయస్ఆర్ పాలనలో ఆరు విడతల భూ పంపిణీలో కూడా భూమి దక్కని వారు 15 సంవత్సరాలుగా అధికారులు, పాలక వర్గాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ అసైన్మెంట్ కమిటీ నిర్వహించి అర్హులైన పేదలకు భూ పంపిణీ జరగపోవడం విచారకరం అన్నారు. పేదవాడికి సాగు భూమి పంపిణీకి నిరాకరిస్తున్న అధికారులు భూ బదలాయింపుల పేరుతో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నారని అలాంటి అధికారుల భరతం పట్టి రెవిన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు ఇవ్వాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.

# దంత సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రస్తుత జీవన శైలిలో ప్రతి ఒక్కరికి దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని కాబట్టి దంత సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని డెంటల్ వైద్యుడు బషీర్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పులివెందుల రోడ్డులోని మసీదు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సన దంత ఆసుపత్రిని రిటైర్డ్ ఉపాధ్యాయుడు మీరావల్లి ప్రారభించారు. ఈ సందర్భంగా డెంటల్ డాక్టర్ బషీర్ అహమ్మద్ మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకొంటే అన్ని అవయవాలు రక్షించు కొన్నట్లేనని చెప్పారు. దంత సమస్యలు ఉన్న వారు దూర ప్రాంతాలకు వెళ్లకుండా వేంపల్లెలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సనా డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. ఆధునిక, సాంకేతిక మిషన్ ద్వారా దంతాలకు సంబంధించిన రూట్ కెనాల్, ఎత్తు దంతాలు సవరణ లాంటి సమస్యలకు ప్రత్యేకంగా చికిత్స చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

# పాలకులకు పట్టని చేనేత కార్మికుల కష్టాలు: శివనారాయణ

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: పాలకులకు చేనేత కష్టాలు కనపడటం లేదని ప్రభుత్వాలు మారుతున్న చేనేతలు తలరాతలు ఎక్కడా మారడం లేదని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి వీరణాల శివ నారాయణ, డక్కా.ఓబులేసు లు తెలిపారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్లోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో పరిపాలనా అధికారి అహ్మద్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత చేనేత ప్రధాన వృత్తిగా ప్రసిద్ధి చెందిన చేనేత పరిశ్రమ కార్పొరేట్ విధానాల వలన సంక్షోభంలో చిక్కుకున్నది. తత్ఫలితంగా చేనేత కార్మికులు ఆకలి చావులు, ఆత్మహత్యలకు బలవుతున్నారు. కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం చేనేతపై జి.ఎస్.టి. వేయటంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడింది. రాష్ట్రంలో గత ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం షెడ్‌కార్మికులకు, సహకార సంఘాలతో నేత నేస్తున్న చేనేత కార్మికులకు అమలు జరపలేదు. బడ్జెట్‌తో చేనేతకు కేటాయింపులు కూడా చేయలేదు. మేము అధికారంలోకి వస్తే చేనేత పరిశ్రమను రక్షిస్తామని, జి.ఎస్.టి. రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తామని, 200 యూనిట్ల ఉచిత కరెంటు అమలు జరుపుతామని వాగ్దానం చేసియున్నారు. కనుక చేనేత కార్మికులను ఆకలి చావుల నుండి రక్షించడానికి చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించాలి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు 2000 కోట్లు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. చేనేతపై జి.ఎస్.టి. పూర్తిగా రద్దు చెయాలి లేదా రీయింబర్స్‌మెంట్ అమలు జరపాలి అని కోరుతున్నాం. 200 యూనిట్ల ఉచిత కరెంటుకు వెంటనే జీ.వో. విడుదల చేసి చేనేత లకు ఉచిత కరెంటు అమలు చేయాలని కోరుతున్నాం అన్నారు. అలాగే సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడి, పావలావడ్డీ రిబేటు బకాయిలు వెంటనే చెల్లించాలి అన్నారు. ఆ రకంగానే 30 శాతం రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలి అన్నారు. గత ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా చాలా మంది చేనేతలు ఉపసం దక్కేది అని ఇప్పుడు ప్రభుత్వం మారాక పథకం ఎత్తువేసిందని నేతన్న నేస్తం మగ్గం



నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఇవ్వాలి అన్నారు. జిల్లా లో బోగస్ సొసైటీలు ఉన్నాయని వాటిని సర్వే చేసి తనిఖీలు నిర్వహించి అధికారులు బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దు చెయ్యాలి. పని చేస్తున్న సహకార సంఘాలను ప్రోత్సహించాలి అన్నారు. గత ప్రభుత్వం రెండు సెంట్లు స్థలం అని 1.50 సెంటు ఎక్కడా సరిపోకుండ ఇచ్చి చేతులు దులుపుకొంది అన్నారు. చేనేత కార్మికులకు 3 సెంట్ల స్థలంలో మగ్గంషెడ్‌లో కూడిన ఇల్లు నిర్మించి ఇవ్వాలి. స్వంత స్థలం ఉన్న వారికి ఇళ్ళు నిర్మాణానికి 6 లక్షల రూపాయలు ఉచితంగా ఇవ్వాలి అన్నారు. ప్రైవేటు సెక్టారులోని చేనేత కార్మికులకు త్రిఫ్ట ఫండ్ స్కీమును అమలు జరపాలి అన్నారు. పట్టు జరీ నూలు ధరలను 2021 నాటి ధరలకు తగ్గించాలి-40% రిబేటు కొనసాగించాలి అన్నారు. చేనేత మహిళకు ప్రసూతి సమయంలో ఆర్థిక సహాయం చెయ్యాలి అన్నారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు జరపాలి అని కోరారు. చేనేత కార్మికులకు వెల్ఫేర్ ఫండ్‌బోర్డు ఏర్పాటు చెయ్యాలి అన్నారు. సహకార సంఘాల అప్పులు రద్దు చేయాలి అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లా.లక్ష్మి నారాయణ, సహాయ కార్యదర్శి కొండయ్య, జిల్లా కమిటీ సభ్యులు బడిగించాల.నారాయణ, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి బాలసుబ్బయ్య పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న కాశీ మహా పాదయాత్ర



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నుంచి ఫిబ్రవరి 01తేదీన కాశీ మహా పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు పులివెందుల కు చెందిన శ్రీ మద్భగవద్గీత ధర్మ ప్రచార సమితి మాజీ కార్యదర్శి, సలహాదారులు మాదూరు వెంకట శేషయ్య పేర్కొన్నారు. ఈ కాశి మహా పాదయాత్ర దాదాపుగా 45 రోజులపాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ పాదయాత్ర పులివెందులలో ప్రారంభమై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మీదుగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, తెలంగాణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్రలోని నాగపూర్ , మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ మీదుగా కొనసాగుతుందన్నారు. ప్రపంచ శాంతి కోసం అందరూ బాగుండాలని ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. పాదయాత్రలో పాల్గొన్న దలచిన వారు 9440223485 అనే నెంబర్కు సంప్రదించాలని ఆయన వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు ఈ పాదయాత్రలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దాం!

**జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశా) సమీక్ష సమావేశం**




కడప, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలని కడప పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రెటరీ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో దిశా చైర్పర్సన్ కడప ఎంపీ అవినాష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప నగర మేయర్ సురేష్ బాబు, జడ్పీ చైర్మన్ శారద, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా కడప పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.... దిశా కమిటీ సమీక్ష సమావేశం జిల్లాలో మొదటిసారిగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. దిశా కమిటీ సుపరిపాలనతో ముందడుగు వేయడానికి కీలకమైన అంశం అని, దీని ద్వారా దేశంలోని ప్రతి గ్రామాన్ని సమర్థవంతంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు పర్యవేక్షించేలా చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ 26 మంత్రిత్వ శాఖల సంబంధించిన 67 పథకాలలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని మానిటరింగ్ చేసి పరిష్కరించి ప్రజలకు చేరవేయడం ముఖ్య ఉద్దేశంతో దిశా ఏర్పాటు అయిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి అనేది ఈ కమిటీ ద్వారా చర్చించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీరాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ, స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా కడప కార్పొరేషన్ లో త్రాగునీరు అందించడానికి రూ 500 కోట్లతో తలపెట్టిన పనులను సత్వరమే ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం డిఆర్డిఏ, పంచాయతీరాజ్ శాఖ గృహ నిర్మాణం శాఖ, డ్వామా, గ్రామీణ నీటిపారుదల శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల వారీగా జరుగుతున్న కార్యక్రమాలపై దిశా చైర్ పర్సన్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో దీన్ దయాల్ అంత్యోదయ యోజన నేషనల్ రూరల్ లవ్లీ హుడ్ మిషన్ ద్వారా 27,468 సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో 273766 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీకి చెందినవారు 66,653 మంది ఉన్నారన్నారు. ఈ గ్రూపులకు కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ ద్వారా రూ 33 కోట్లు, బ్యాంకు లింకేజీల ద్వారా రూ 612 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యా గ్రామీణ కుశాల్ యోజన పథకం ద్వారా మూడు ట్రైనింగ్ సెంటర్లలో 240 మందికి ట్రైనింగ్ ఇవ్వడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా 60 మందికి శిక్షణ పూర్తయిందని మరో 58 మంది శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఇందులో 47 మందికి ఉపాధి కల్పించామన్నారు. త్వరలో స్కిల్ సెంటర్ ల ద్వారా ఐదు లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని అందుకు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలని దిశా చైర్ పర్సన్ సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా 2020-21సం లో 6 నియోజకవర్గాలలో రూ 136 కోట్ల తో 25 పనులు మంజూరు కాగా అందులో ఇరవై ఒక్క పనులు పూర్తయ్యాయని మరో నాలుగు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన 2023-24 సంరానికి సంబంధించి ఆరు నియోజకవర్గాలలో 139 కోట్లతో 20 పనులు మంజూరు కాగా ఇందులో 11 పనులు పురోగతిలో వుండగా మరో 9 పనులు ప్రారంభం కావాల్సి ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఏడు నియోజకవర్గాలు, రాజంపేట తో కలిపి 10,2165 గృహాలు మంజూరు కాగా ఇందులో 36,661 పూర్తి అయ్యాయని మిగతావి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన

## ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష




కడప, మేజర్‌న్యూస్ : కోటి రెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్, పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రేపు అనగా జనవరి 25వ తేదీ నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు మీద వకృత్వపు పోటీ లను మరియు గ్రూప్ డిస్కస్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలలోని విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఓటు హక్కు పై తమ అభిప్రాయాలను వెలిగించడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత అందరూ ఓటు హక్కును కలిగి ఉండాలని తమ అమూల్యమైన ఓటును చక్కగా సద్వినియోగపరచుకొని మంచి పరిపాలన అందించే నాయకులను ఎన్నుకోవడంలో తమ ఓటు హక్కును చక్కగా సద్వినియోగ మర్చిపోవాలని, తమ ఓటును ఒక వజ్రాయుధం లాగా ఉపయోగించి, మంచి నాయకులను ఎన్నుకోవడంలో తమ వంతు కృషి చేయాలని కోరడం జరిగింది. పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం.వీరభద్రయ్య, డాక్టర్ పి వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ ఓటును సద్వినియోగపరుచుకోవాలని, ఎన్నికల సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు, ప్రభావాలకు గురి కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడం జరిగింది.

# కడప రవాణా శాఖలో కీచక అధికారి పై మంత్రి వేటు..

**బాధిత మహిళలకు అండగా ఉంటాం..మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని ఉద్యోగులకు మంత్రి హితవు.**

కడప, మేజర్‌న్యూస్ : ఉన్నత అధికారై ఉండి అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతూ మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడటంపై రవాణా శాఖ మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఈ రోజు వార్త పత్రికలలో సదరు అధికారి దుష్ప్రవర్తనపై వచ్చిన వార్త దురదృష్టకరమని తెలుపుతూ, మంత్రి ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికీ సరెండర్ చేశామని, ఒక సీనియర్ అధికారి ద్వారా సమగ్ర విచారణ తక్షణమే చేపట్టి దీనికి కారకులైన ఉన్నత అధికారిపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇటువంటి దుష్ప్రవర్తనను ఉపేక్షించేది లేదని తెలిపారు. బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. మరియు రాష్ట్రంలో ఇటువంటి దుస్స ఘటనలు ఎక్కడ తలెత్తినా ప్రభుత్వం దృష్టికి తెలియపరచాలని తెలిపారు. భవిష్యత్ లో మరో అధికారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటానికి తావు ఇవ్వకుండా చర్యలు ఉంటాయని, అధికార్లు రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

**బాధితురాలిని ఫోన్ పరామర్శించిన మంత్రి**



కడప జిల్లా రవాణా అధికారి నుండి లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో ఫోన్ లో మాట్లాడి పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా కల్పించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
25 జనవరి 2025

## పిచ్చి కుక్క కరిచిన రోజునే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలి



**రామాపురం మేజర్ న్యూస్:** ఎప్పుడైనా పిచ్చికుక్క దాడిలో గాయపడినప్పుడు వెంటనే కరిచిన ప్రదేశాన్ని సబ్బుతో శుభ్రం చేసుకుని ఆ రోజే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ ప్రణాళిక విభాగం రాష్ట్ర అధికారి వెంకట్రావు తెలిపారు చిట్లూరు పంచాయతీలోని మజ్జిగ వాండ్లపల్లిలో శుక్రవారం జంతు సంక్షేమ వారోత్సవాలలో భాగంగా ఉచిత పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క గాయపడిన ప్రదేశాన్ని సబ్బుతో శుభ్రం చేసుకుని మొదటిరోజు మూడవరోజు ఏడవ రోజు 14వ రోజు 28వ రోజు క్రమం తప్పకుండా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ టీకాలు వేసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించారు అనంతరం81 పశువులకు ప్రథమ చికిత్స అందించారు13 గర్భకోశ 3 పశువులకు సూల పరీక్షలు183 పశువులకు78 చూడలకు1730 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పశువుల శాఖ అధికారి కె గుణశేఖర్ పిళ్లై ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య సహాయ సంచాలకులు సుధీర్ నాథ్ బెనర్జీ మండల పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## 27న ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఈనెల 27 అనగా (సోమవారం) వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దతిప్పసముద్రం మండలం, తుమ్మరకుంట గ్రామ సచివాలయం వద్ద ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉగాది రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య నిపుణులు నుంచి స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ,ప్రోస్టేట్ క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్,స్త్రీ పరిశుభ్రతపై అవగాహన సదస్సు,క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించబడునున్నారు.ముఖ్యంగా ఈసీజీ,ఎకో,క్యాన్సర్ స్క్రీనింగ్ తదితర పరీక్షలు ఉచితంగా చేయబడునన్నారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు డాక్టర్ లోకేష్ భరణి 7799110121,9535197749 మరియు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ 9916073322 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## విశ్వం కళాశాలలో బ్లెండర్ సాఫ్ట్వేర్ అవగాహన సదస్సు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు మొదటి సంవత్సరం ఎంసీఏ చదువుతున్న విద్యార్థులకు బ్లెండర్ సాఫ్ట్వేర్ రెండు రోజుల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా శుక్రవారం విద్యార్థులకు బెంగళూరుకు చెందిన సిహెచ్ టెక్నాలజీస్ చెందిన ఎక్స్పర్ట్స్ యానిమేషన్ ఒక శక్తివంతమైన,ఉచిత 3డి మోడలింగ్ మరియు యానిమేషన్ సాఫ్ట్వేర్,ప్రొఫెషనల్స్,హాబీస్ట్లు మరియు విద్యార్థులచే విస్తృతంగా ఉపయోగించబడుతుఅందని దాని సహాయంతో యానిమేషన్లు,విజువల్ ఎఫెక్ట్స్,వీడియో గేమ్‌లు మరియు మరెన్నో సృష్టించవచ్చు.ప్రాజెక్ట్ సెటప్ డౌన్‌లోడ్ మరియు ఇన్‌స్టాల్,ఇంటర్ఫేస్ అర్థం చేసుకోవడం : 3డి వ్యూ పోర్ట్,టైమ్‌లైన్ : యానిమేషన్ సీక్వెన్స్‌ను కంట్రోల్ చేయడానికి సీన్‌లోని అన్ని ఆబ్జెక్టుల జాబితా,ప్రాపర్టీస్ ప్యానెల్ : ఆబ్జెక్ట్ మరియు సీన్ సెట్టింగ్స్ మార్పు చేయడానికి,సీన్ తయారుచేయడం ఆబ్జెక్ట్స్ జోడించడం : క్యూబ్‌లు,స్పియర్స్ లేదా లైటింగ్ సెటప్ చేయండి : సీన్‌లో సరైన లైటింగ్‌ను జోడించండం నేర్పించడం జరిగింది.యానిమేషన్ ప్రాథమికాలు కీఫ్రేమ్స్ : యానిమేషన్‌కు అవసరమైన ప్రధాన భాగం.ఒక ఆబ్జెక్ట్ యొక్క స్థానం (పొజిషన్),త్రిప్పడం (రోటేషన్),లేదా పరిమాణం (స్కేల్)నని సమయానికి అనుగుణంగా డిఫైన్ చేయడానికి కీఫ్రేమ్ జోడించండి.షార్ట్‌కట్ : నొక్కి కీఫ్రేమ్ జోడించండి తెలియజేశారు.టైమ్‌లైన్ :టైమ్‌లైన్ ఎడిటర్ ద్వారా మీ యానిమేషన్‌ను కంట్రోల్ చేయడం విద్యార్థులకు నేర్పించారు.గ్రాఫ్ ఎడిటర్ ఆర్మేచర్ మరియు రిగ్గింగ్ : క్యారెక్టర్ యానిమేషన్‌ల కోసం బోన్స్ జోడించడం జరిగింది.ఇన్వర్స్ కైనిమాటిక్స్ (ఐకె) ఉపయోగించి నిజమైన కదలికలు సృష్టించండి.ఫిజిక్స్ సిమ్యులేషన్‌లు : క్లాత్,పొగ,మంట,మరియు ద్రవాలు వంటి డైనమిక్స్ జోడించండం వచ్చారు.మోడిఫైయర్లు :వేవ్ లేదా లాటిస్ వంటి యానిమేషన్ స్పెసిఫిక్ మోడిఫైయర్లు యానిమేషన్ రెండర్ ప్రాపర్టీస్ సెట్ చేయండం నేర్పించారు.రెజల్యూషన్,ఫ్రేమ్ రేట్ మరియు అవుట్‌పుట్ ఫార్మాట్ (ఎంపీ4 లేదా ఇమేజ్ సీక్వెన్స్) తెలియజేశారు.కమ్యూనిటీ : ఫోరంలు ద్వారా కొత్త ఐడియాస్ పొందండి.ప్రాక్టీస్ : చిన్న ప్రాజెక్టులతో ప్రారంభించండి మరియు విజయం చిట్కాలు నేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలియజేశారు.ఎంసీఏ డిపార్ట్మెంట్ హెచ్ఓడి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**- వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్ర నాయక్ సూచన**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అధికారులు వస్తున్న నేపథ్యంలో పలువురు దుకాణాలు మూసివేశారు.పలు దుకాణాలలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్ర నాయక్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.నిషేధిత బయో ఎరువులు పలు దుకాణదారులు అమ్ముతుండడంతో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా ఉపేక్షించమన్నారు.అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ఆరు వ్యవసాయ పరిశోధన కేంద్రాలు మంజూరయ్యాయన్నారు. పట్టణంలోని భవ్య శ్రీ ట్రేడర్స్ లో సరైన బిల్లులు లేకపోవడంతో రూ.2.90 లక్షల విలువగల మందులను ఎం.వి.ఆర్ సీడ్స్ దుకాణంలో తనిఖీ చేసి 12 వేల రూపాయల అమ్మకాలు నిలుపుదల చేశారు. ముఖ్యంగా దుకాణదారులు స్టాక్ బోర్డులను బయట తెలుగులో రాసి రైతులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని,లేనిపక్షంలో నేరంగా పరిగణించబడుతుందని,దీని ఆధారంగా దుకాణం లైసెన్స్ రద్దు చేసే అధికారం సంబంధిత అధికారులకు ఉంటుందని హెచ్చరించారు. రైతులు ఏదైనా పురుగుమందులు,ఎరువులు కొనుగోలు చేసినప్పుడు బిల్లులో రైతులు సంతకం చేసి తప్పకుండా రైతులకు బిల్లు ఇవ్వవలసిందిగా,మరి కొంతమంది దుకాణాలలో బిల్లులలో రైతుల సంతకాలు లేకపోవడంతో దుకాణదారుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతాంగానికి ముఖ్యమైన విజ్ఞప్తి ఏదైనా ఎరువులు కానీ మందులు కానీ కొనుగోలు చేసినప్పుడు ఖచ్చితంగా బిల్లులను తీసుకొని తమ వద్ద ఉంచుకోవాలని ఏదైనా పంటకు జరగడానికి జరిగితే బిల్లు ఉంటే సైంటిస్టులు,వ్యవసాయ అధికారులు కమిటీ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టి నివేదిక ఆధారంగా సంబంధిత దుకాణదారుడుపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని రైతులకు నష్ట పరిహారం అందించేందుకు వీలుగా ఉంటుందని సూచించారు.బయో ఎరువులు అమ్మకాలు చేసే దుకాణదారులు కచ్చితంగా జి.3 సర్టిఫికెట్ ఆధారంగా అందులో పొందుపరిచిన మందులను అమ్మకాలు చేపట్టాలని లేనిపక్షంలో చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొత్తగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఉపయోగంగా నేషనల్ పెస్ట్ సర్వే లైన్స్ సిస్టం (ఎన్పీపీఎస్)యాపును విడుదల చేసిందని ఈ యాప్ ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని,పంటకు ఏదైనా తెగులు వ్యాపిస్తే ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి దానికి సరిపడా మందులు ఏవైతే వాడాలో చూపిస్తుందని రైతులు దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ తనిఖీలలో మదనపల్లి అసిస్టెంట్ డైరెక్టర్ శివశంకర్,బి.కొత్తకోట వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరాటేలో డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మరిన్ని అవార్డులు అందుకోవాలి

**- విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆకాంక్ష**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్‌కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్-2025 పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాం డెంట్ డాక్టర్ ఎన్.సేతు కొనియాడారు. ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2025 పురస్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.హైదరాబాద్ బిఎం బిర్లా సైన్స్ సెంటర్,మాస్టర్ కేశవ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్-2025 పురస్కారాలు అందజేశారు. కరాటే రంగంలో విశిష్ట సేవలందించిన మాస్టర్స్,కరాటేలో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారి ప్రతిభకు నిదర్శనంగా అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలను అందించడం జరుగుతోంది.ఈ నేపథ్యంలో మదనపల్లె నుండి కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ -2025 పురస్కారం అందజేయడం జరిగింది.విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో కరాటే టీచర్‌గా పనిచేస్తున్న ఏ.ఆర్. సురేష్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2025 పురస్కారం అందుకున్న సందర్భంగా కరస్పాం డెంట్ డాక్టర్ ఎన్.సేతు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ,కరాటే రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ ఏ.ఆర్ సురేష్ కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు-2025 రావడం సంతోషంగా ఉందన్నారు.అలాగే యూత్ కరాటే క్లబ్ చెందిన విద్యార్థులకు ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు - 2025ను షేక్.కాలేషా,మస్తాన్,డిఏ.హేమంష్,ఎన్.ప్రీతం తేజ్ కూడా అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 27న బీఎస్పీ ఆధ్వర్యంలో మదనపల్లెలో మహాధర్నా

**- గోడపత్రికలు ఆవిష్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఈనెల 27న మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా పోస్టర్లను బిఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మరియు బిఎస్పీ నాయకులు ఆవిష్కరించారు.అనంతరం బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ 100 సంవత్సరాలకుపైగా నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటుపరం చేస్తున్నదని,ఇక్కడ పని చేస్తున్న శాశ్వత వైద్యాధికారులను,సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నారన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక హామీలను గుప్పించిన సీఎం చంద్రబాబు నాయుడు నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క ప్రభుత్వ సంస్థను ప్రైవేటుపరం చేసుకుంటూ పోతూ ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాడన్నారని విమర్శించారు.ఏపీలో ఉన్నటువంటి 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసి తన సొంత సామాజికవర్గం కోట్లు దండుకోవడం కోసం వాటిల్లో వాటాల కోసమే ఈ కుట్రలు చేస్తున్నాడన్నారు.మదనపల్లి మెడికల్ కళాశాలను,ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బందిని తరలించి ప్రైవేటీకరణ కుట్రకు పాల్పడుతున్నాడన్నారని ఆరోపించారు.ప్రస్తుత రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ ఇదే మదనపల్లి నియోజకవర్గంలో చదువుకొని ఈరోజు రాజకీయంగా ఆయన అనుభవిస్తున్న హెూదా మదనపల్లి పెట్టిన బిక్ష అని,అయితే ప్రతిఫలంగా వైద్య శాఖమంత్రిగా ఉంటూ మదనపల్లికి మెడికల్ కళాశాల ప్రైవేట్ చేయడమే కాకుండా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కూడా ప్రైవేటుపరం చేస్తూ ద్రోహానికి పాల్పడుతున్నాడన్నారు.దీనిని వ్యతిరేకిస్తూ బిఎస్పీ ఆధ్వర్యంలో ఇతర పార్టీలు మరియు ప్రజా సంఘాలను కలుపుకొని 27న మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నాయకులు బాలాజి,గంగాధర్,శివ,మహేష్, ప్రశాంత్,హరి,కన్నయ్య, ఆనంద్ ,సారది

## వేలం పాటల ద్వారా కొండకు రూ 19.88 లక్షలు ఆదాయం

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదాయ వనరులపై జరిగిన వేలం పాటల ద్వారా రూ 19.88 లక్షలు ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈవో మునిరాజా తెలిపారు. శుక్రవారం మల్లయ్య కొండలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్, ఈవో మునిరాజా, ఎస్సై లోకేష్ రెడ్డి, రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట లో ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలలో మహాశివరాత్రి పర్వదినాన వాహనాల పార్కింగ్ కురూ4.72 లక్షలు సి రెడ్డప్ప రెడ్డి, తలనీలాలు రూ 3.51 లక్షలు కె బాలకృష్ణ, గౌరమ్మ గుడి వద్ద పూజ నిర్వహణ రూ 3.81 లక్షలు టి బాబయ్య, వెలుగు మల్లమ్మ ఆలయ పూజా నిర్వహణ రూ 2.22 లక్షలు ఎం శేఖర్, కొబ్బరి చిప్పల సేకరణ రూ 81 వేలు సి గోపాలకృష్ణారెడ్డి, లడ్డు ప్రసాదం కోసం రూ 4.81 లక్షలు కె మోహన వేలంపాటల ద్వారా దక్కించుకున్నారు. వేలం పాటల ద్వారా మొత్తం స్వామివారికి రూ19.88 లక్షలు ఆదాయం వచ్చినప్పుడు ఇన్స్పెక్టర్ శశి కుమార్ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా మల్లయ్య కొండలో ప్లాస్టిక్ తో పాటు ధూమపానం, మద్యపానం పూర్తిగా నిషేధించామని భక్తులు నిషేధాజ్ఞలు పాటించాలని ఓ ప్రకటనలో తెలిపారు.